ఔషధములు, హెయిర్ ఆయిల్సు, సిరాలు, స్నో వగైరాలకు
అన్ని రకాల గాజుసీసాలు ముఖ్యముగా తైలములకు
'ప వ' సీసాలు
సరసమయిన ధరలకు దొరుకును.
ది జనరల్ యేజన్సీస్,
61, సిల్వర్ జూబిలీ పార్కురోడ్, - బెంగుళూరు సిటీ.
Agents for:— SRI DURGA GLASS WORKS,
(Mysore State & Nizams Dominions.)

Reg. No. 1118. విడివత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

పెద్దది Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. WEDNESDAY, 8-3-1944 No. 284

బాపాలాల్ అండ్ కో.,
వజ్రములు, ఆభరణములు, బంగారు, వెండి
సామానులకు నమ్మకమైన స్థలము.
రామకోటి బిల్డింగ్సు, - రత్నాబజార్, పి. టి. మద్రాసు.

రష్యా షరతులకు ఫిన్లండు జవాబు

ఫిన్లండు కోరికలను జర్మనీ నిరాకరించెను

స్టాక్‌హోం, మార్చి 6:—

ఫిన్లండుకు రష్యా ప్రభుత్వం కొన్ని సంధిషరతులను సూచించియుండెను. ఆ షరతులను గూర్చి ఫిన్లండు ప్రభుత్వం రష్యాకు ప్రత్యుత్తర మొసంగెనని కొన్ని వార్తలు ప్రబలియున్నవి. ఈవార్త లింకా అధికారరీత్యా ధ్రువపరుపబడలేదు. రష్యా సూచించిన కొన్ని షరతుల అర్థమేమిటో స్పష్టంగా విశదీకరించవలసినదిగా ఫిన్లండు ప్రభుత్వము ఆ ప్రత్యుత్తరములో కోరియుండెనట. బహుశః ఫిన్లండు ప్రభుత్వం తనకు యుక్తమని తోచిన మరికొంతి షరతులను సూచించ దలంచియుండవచ్చును.

జర్మనీకి ఫిన్లండు రాయబారులు పోలేదు

జర్మనీ ప్రభుత్వానికిన్నీ, ఫిన్లండు ప్రభుత్వానికిన్నీ సంప్రతింపు సమాలోచనలు భగ్నమైనవని స్విజర్లాండులో కొన్నివార్తలు వ్యాపించియున్నవి. కాని జర్మను ప్రభుత్వంతో సంప్రతించు నిమిత్తమై ఫిన్లండు తరపు రాయబారవర్గ మేదియు ప్రత్యేకంగా బర్లిను నగరములో లేదని ఫిన్లండు ప్రభుత్వం అధికారరీత్యా తెలియజేయుచున్నదని స్వీడెనులోని ఫిన్లండు రాయబారి వెల్లడించెను.

ఫిన్లండుకు - జర్మనీకి జరిగిన సంభాషణలు

జినీవా, మార్చి 6:—

ఫిన్లండు ప్రభుత్వానికి జర్మను ప్రభుత్వానికి బర్లిను నగరంలో సంభాషణలు జరిగినవని స్విజర్లాండు ముఖ్య పట్టణమైనజినీవానగరానికివార్తలు వచ్చినవి. కాని యీవార్తల నిజానిజములు అధికారుల ద్వారా ధ్రువపడలేదు. ఫిన్లండులో జనరలు డీటెల్ అను జర్మనుసేనాని ఆధిపత్యము క్రింద జర్మనుసేన కొంతకలదు. ఈ జర్మను సేనను ఫిన్లండులోనుంచి జర్మనీకి తీసికొని పోవలెనని ఫిన్లండు కోరినదట. అందుకు జర్మనుప్రభుత్వం స్పష్టంగా వీలులేదని నిరాకరించినదట. అందుమీదట, అర్ధరాత్రి వేళ బర్లిను నగరంనుంచి ఫిన్లండు రాయబారవర్గము వెడలిపోయెనని వార్త వ్యాపించియున్నది. (రాయిటర్)

ఫిన్లండు సంధి : నార్వే అభిప్రాయము

లండన్, మార్చి 4:—

రష్యా ప్రభుత్వంతో ఫిన్లండు ప్రభుత్వం సంధిచేసికొనడం చాలా అవసరమని లండనులో నున్న స్వతంత్ర నార్వేప్రభుత్వపక్షమున ప్రకటింపబడే "నార్స్కాటైడెండు" అను పత్రిక వ్రాసింది. రష్యా ప్రభుత్వంతో ఫిన్లండు ప్రభుత్వం బహిరంగంగా బాహాటంగా కలిసికొని సంభాషించి గౌరవప్రదంగా సమాధానపడితేనే తప్ప ఈ సంధిప్రయత్నాలు ఫలించడం కష్టమని ఆ పత్రిక వ్రాసింది. (ఇండియా ప్రెస్ సర్వీస్)

లండను, మార్చి 7:

నార్వేతీరమున బ్రిటిషు విమానములు రెండు మధ్యరక శత్రువర్తక నావలను టార్పెడోచేసి కొట్టినవి. రాయిటర్.

శాసనసభ్యులవైనిర్బంధాలు

పంజాబ్, సింధు అసెంబ్లీలలో విమర్శ

లాహోరు, మార్చి 6: జెయిలు వెలుపలనున్న కాంగ్రెసు శాసనసభ్యులు అసెంబ్లీకి హాజరు కాకూడదని పంజాబు ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులకు ఆక్షేపణ దెలుపుతూ పంజాబు అసెంబ్లీ ప్రతిపక్షసభ్యులు ఈవారమధ్యాహ్నం అసెంబ్లీసభనువదిలి వెళ్లిపోయిరి.

ఈపరిస్థితిగా ఉత్తరువు జారీ చేయుట అసెంబ్లీ సభ్యుల హక్కులకు విరుద్ధమని శ్రీ భగ్రతాం చోడాగారు గావించిన ప్రతిపాదనపై స్పీకరు సర్ మహబుద్దీన్ గారు యీ క్రింది నిర్ణయమొసంగిరి.

అసెంబ్లీకి హాజరుకాకూడదని కొందరు కాంగ్రెసు శాసనసభ్యులకు ప్రభుత్వం జారీ చేసిన నిర్బంధ ఉత్తరువులవల్ల శాసనసభ్యుల హక్కులకు భంగం కలిగించినట్లు అగుట లేదనియు, ఆ కాంగ్రెసు సభ్యులయెడల తనకు సానుభూతి లేకపోలేదనియు, అయినప్పటికి న్యాయశాస్త్రమునకు అందరూ బద్ధులుకాక తప్పదనియు స్పీకరుగారు తెలిపిరి.

స్పీకరు యీరీతిగా నిర్ణయమిచ్చిన తరువాత ప్రతిపక్ష నాయకుడు సర్దార్ సంతోక్ సింగుగారు తనపార్టీవారు సభను వదలి పోదలచినట్లును అట్లు చేయుటకు పూర్వము తమ ప్రకటన చేయ నుద్దేశించినట్లును చెప్పిరి. వారలా ప్రకటన చేయుటకు స్పీకరు అనుమతించలేదు.

కాంగ్రెసు శాసనసభ్యుల విషయమై విధింపబడిన నిర్బంధములపట్ల తమ అసమ్మతి తెలుపుటకు తాము అసెంబ్లీసభను వదలి పోనున్నామని సర్దార్ సంతోక్ సింగుగారు అనిరి.

సింధు కాంగ్రెసు అసెంబ్లీసభ్యుల నిర్బంధమునకు ఆక్షేపణ

కరాచి, మార్చి 6:—

ప్రభుత్వ పరిపాలన గూర్చి సింధు అసెంబ్లీలో యీదినం చర్చ జరిగినపుడు కాంగ్రెసు శాసనసభ్యులను యితర కాంగ్రెసువాదులను సింధు ప్రభుత్వ మంత్రివర్గము యింకా జెయిళ్లలో నుంచియున్నందుకు స్వాధ్యక్షతతో కూడిన రాజకీయ ఉద్దేశ్యములే కారణ మనియు సింధు మంత్రివర్గము ఆ బాధ్యతను కేంద్రప్రభుత్వంమీద త్రోసివేయ యత్నించుచున్నదనియు తెలుపుతూ షేక్ అబ్దుల్ అజీజ్ గారు ప్రభుత్వ వైఖరిని ఖండించిరి.

కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులను గాక డిటెన్యూలను తతిమ కాంగ్రెసువాదులను అసెంబ్లీ సభ్యులను నిర్బంధమున నుంచుటకుగాని వదలివేయుటకుగాని రాష్ట్రీయ ప్రభుత్వాలకే అధికార ముండగా ఆ బాధ్యత కేంద్రప్రభుత్వంవారిదని సింధు ప్రభుత్వం చెప్పి తప్పుకొనుట వింతగానున్నదనిరి. మిస్ సిపహిమాలని అను నామెను వదలివేయుమని కరాచీజిల్లా మేజిస్ట్రేటు, జిల్లాపోలీసు సూపరింటు ఉభయులూ నిపార్సు చేసినప్పటికి ఆమెను సింధుప్రభుత్వం విడుదల చేయకపోవుటను మజిద్ గారు ఖండించిరి. అ. ప్రె.

జర్మన్ ట్రాలర్ ముంపు

లండన్, మార్చి 6:—

గతరాత్రిడచ్చి కోస్తాతీరములో రాయల్ నౌకాదళమువారు జర్మను గస్తీదళములలోని ట్రాలరు నొకదానిని టార్పెడోలతో కొట్టి ముంచివేసిరి. మన నౌకలలో దేనికి దెబ్బ కూడా తగలలేదు. అని నౌకా శాఖవారి ప్రకటన తెలియజేయుచున్నది.

సూయజ్ అడుగున రైలుమార్గం

ఈజిప్టుప్రభుత్వ సంకల్పం

కైరో, మార్చి 6:

సూయజు కాల్వక్రింద భూగర్భమార్గంగా ఒక రైలు మార్గమును నిర్మించుటకు యీజిప్టు ప్రభుత్వం సంకల్పించింది. ఈ పని యుద్ధానంతరం పూనుకోబడును. ఇందుకు 180 వేల యీజిప్టు పౌనులు అనగా 1840 వేల బ్రిటిష్ పౌనులు ఖర్చు అగునని అంచనా వేయబడెను. ఈ రైలు మార్గం యీజిప్టు నరిహద్దులోని రోమోనా నుండి బయలుదేరి సూయజు సింధుశాఖ ప్రవేశ మార్గంలోనున్న ట్యూఫిక్కు అను రేవువరకు పోవును.

ఆంజియోరంగంలో జర్మనుజననష్టం 24 వేలు

అమితవర్షంవల్ల పోరాటం స్తంభించింది

ఆంజియోతీరం, మార్చి 6:—

ఆంజియోరంగంలో జర్మనులు సాగించిన తిరుగుదాడుల ఫలితంగా మిత్రసేనలను వెనుకకు తరుమలేకపోయిరి. గాని యిందువల్ల యీయుద్ధరంగంలో హతులైన, క్షతులైన జర్మనులు 24 వేల మంది లెక్కతేలిరి. నిన్న కౌసిక్ సాన్‌విన్సెంజీవద్ద జర్మను సైన్యమొకటి త్రిరుగుదాడి చేసెనుగాని వెనుకకు తరిమివేయబడెను. ప్రస్తుతం యీ రంగంలో అమితవర్షము కురియుచున్నందువల్ల పోరాటము స్తంభించి గస్తీసైనికచర్యలు మాత్రమే జరుగుచున్నవి. బురద ఎక్కువగా నుండుటవల్ల గస్తీసైనికులుకూడా, ముందుకుపోవుట కష్టంగాఉంది. నిన్నయుద్ధరంగంలో 4 శత్రువిమానాలుమాత్రమే కన్పించినవి.

ఆంగ్లో-టర్కిష్ సంప్రతింపులు

విఫలమగుటకు రాజకీయాలు కారణం

కైరో, మార్చి 6:—

బ్రిటన్ టర్కీకి సైనికసామగ్రిని పంపుట నిలుపుచేసింది. ఉభయదేశముల ప్రతినిధులమధ్య జరిగిన సంప్రతింపులు ఫలించలేదు. పరిస్థితి ఏమీ ఆశాజనకంగా లేదు. మధ్యప్రాచ్యంలోని అధికారవర్గములు ఈ ఆశాభంగమును కప్పి పుచ్చుటలేదు.

టర్కీ మళ్లా సంతృప్తికరంగాపుండే సూచనలను చేపట్టేనేతప్ప సంప్రతింపులు తిరిగి కొనసాగింపబడవు అని ఇక్కడ విషయజ్ఞుల అభిప్రాయం.

సంప్రతింపులను విరమించుటకు బ్రిటన్ ఆకస్మికంగ గావించిన నిర్ణయం టర్కిష్ నాయకులకు దిగ్భ్రమ కలిగించినది. అందని వాటికై అర్రులు చాచితిమని టర్కిష్ ప్రతినిధులు గుర్తించిరని ఇచట వూహింపబడుచున్నది.

బ్రిటిషు మిలిటరీ రాయబారవర్గముతో జరిపిన సంప్రతింపులలో, అడానాలో గత సంవత్సరం జనవరి మాసాంతమున బ్రిటిషు ప్రధాని, టర్కిష్ అధ్యక్షుల సమావేశమునందు అంగీకరింపబడిన పట్టిక ననుసరించి ఆయుధములను సైనికసామగ్రిని సప్లయి చేయవలసిందని, తురుష్కప్రతినిధులు ఒత్తిడిచేసినారు.

కాని ఆనాడు, జర్మన్ సేనలు అనటోలియాపై దండెత్తి సిరియా, పర్షియన్ గల్ఫ్‌వరకూ సెట్టుకువస్తారని ఊహించుట కవకాశము లుండినని.

టర్కీకి జర్మను విమానదాడి ప్రమాదం ఉన్నదని బ్రిటిషురాయబారవర్గం అంగీకరించినది కాని తురుష్కులు భయపడుతున్నంత తీవ్రత ఆ ప్రమాదంలో లేదని వారియభిప్రాయం.

టర్కిష్ ప్రతినిధులు తమసమాధానమును తెల్పిన సమావేశమునందే టర్కీ సర్వసేనానిగా ఉండి గత జనవరి 12 న ఆపదవినుండి విరమించిన మార్షల్ ఫెజ్వీచాట్మాక్ డార్డెనల్సును ఆక్రమించటానికి జర్మనులు గట్టి ప్రయత్నం చేయవచ్చునని తెలిపినారు.

బ్రిటిషు ప్రముఖులు అంచనా వేసిన దానికి పదిరెట్లు అధికంగా వుందని టర్కిష్ ప్రతినిధులు అంటున్నారు. వైమానిక కేంద్రములను, విమానదాడి హెచ్చరిక యంత్రములను, స్థాపించుటకు, తన సన్నాహములు చేయుటకు, బ్రిటిషు నిపుణులను, సామగ్రి

2 వ పేజీ చూడుడు

కనడా రాజ్యాంగచట్టసవరణ

బ్రిటిష్ ఆమోదంలేకనే చేయుటకు యత్నం

ఆటావా, మార్చి 5.—

ప్రధాని మెకెంజీకింగుగారు ఈస్టరు సమయమున రాష్ట్రీయ ఫెడరల్ సభను సమావేశపరుప వాగ్దాన మొనరించుటచే కనడాలో యుద్ధానంతర పునర్నిర్మాణ ప్లానులు వేయువారి హృదయములలో ఆశ రేకెత్తినది. ఎందువల్లననగా, కనడా రాజ్యాంగ విధానము 1867 సం॥లో తయారు చేయబడెను. అప్పటినుండియు దానిలో మార్పు లేమియు చేయబడలేదు. మెకెంజీకింగుగారు సమావేశపరుపవలచిన సభ రాజ్యాంగవిధాన సవరణము విషయమై ఆలోచించును.

ఇట్టి సభ విచారించు ప్రధాన విషయము కెనడా రాజ్యాంగ విధానమును బ్రిటిషు పార్లమెంటువారి ఆక్షేపకు సంబంధించియుండును. ఈ శాసనమును సవరించుటకు బ్రిటిషు పార్లమెంటువారి అనుమతి అవసరమై యున్నది. ఈ పరిస్థితి కనడాలో యిదివరకే అనేక వాదోపవాదములకు కారణమయ్యెను. ఇట్లనుటవల్ల బ్రిటను యెడల కనడా అనురాగము తగ్గెనని ఎంతమాత్రము అర్థముకాదు. ఇప్పుడు సంకల్పింపబడుచున్న రాజ్యాంగ విధాన మార్పుల సందర్భమున బ్రిటను ఈ అధికారమును చలాయించుటకు కనడా ప్రజలు అయిష్టులుగా నున్నారని నిస్సంశయముగా ఊహింపవచ్చును. బ్రిటనుకు యిట్టి అధికార ముండుట ప్రధాని మెకెంజీ కింగుగారికి గూడ యిష్టములేదని అందరికి తెలిసియేయున్నది.

కనడాలో గొప్ప యుద్ధానంతర సంస్కరణలు జరుగవలసిన యెడల బ్రిటిషు వార్తు అమెరికను ఆక్షను మార్చుటత్యావశ్యకము. యుద్ధానంతర ఆర్థిక పునర్నిర్మాణ కార్యక్రమమునకై తగిన యేర్పాట్లు చేయుటకు ఈస్టరులో డొమినియను అధికారులకును, కెనడాయందలి 9 రాష్ట్రములు అధికారులకును జరుగనున్న సమావేశము అవసరమై యున్నది. రాష్ట్రములు చలాయింపవలసిన అధికారములు, డొమినియను చలాయింపవలసిన అధికారములు యిప్పుడు అస్పష్టముగా నున్నవి. ముఖ్యముగా ఉద్యోగము, సాంఘికభద్రత, నిరుద్యోగ నివారణ, వార్ధక్య పింఛనులు, పన్నులవిధించు విషయములలో ఈ అధికారములు అస్పష్టముగా నున్నవి.

1941 సం॥లో జరిగిన ఫెడరల్ ప్రావిన్షియలు సభవల్ల యెట్టి ప్రయోజనము కలిగియుండ లేదు. రాష్ట్రీయ ప్రధానులకును, మెకెంజీ కింగుగారికిని పరస్పర భేదాభిప్రాయము లుదయించెను. కనడా వ్యవహారముల విషయమై జాగ్రత్తగాను సమగ్రముగాను తయారు చేయబడిన రోవెల్ సిరాయిస్ నివేదికను విచారించుటకు సమావేశపరుపబడినసభ యెట్టిపనిని సాధింపజాలక మూడునాళ్లలో సమాప్తమయ్యెను. ఒంటారియో, ఆల్బర్టా, బ్రిటిష్ కొలంబియా రాష్ట్రములు ఈ కమిషను నివేదికను చర్చకు ప్రాతిపదికగా పైతము అంగీకరింపకపోయెను. అప్పటినుండియు, వార్ మెషర్సు ఆక్టుద్వారా లభించిన విశేషాధికారముల ద్వారా డొమినియను ప్రభుత్వము దేశమును పరిపాలించు చుండెను. అదివరకు రాష్ట్రములు చలాయించుచుండిన అధికారములను గూడ డొమినియను ప్రభుత్వమే చలాయించుచుండెను. యుద్ధము పరిసమాప్తము కాగానే నూతన పరిస్థితు లుదయించును. ఇదివరకుండిన అధికారములు మరల రాష్ట్రములకు చేకూరును. (రాయిటర్)

భారతదేశంమాత్రం వెనకే వుండిపోతున్నది

యుద్ధానంతర నిర్మాణం: అమెరికా ఇంజనీర్ వ్యాఖ్యానం

న్యూయార్కు, మార్చి 7:—

ఇదివరకు అమెరికా ఆర్థికసమరం బోర్డుకు చెందిన ఇంజనీరైన హెచ్. హెచ్. రజాక్‌గారు ఇట్లుచెప్పిరి:-"చైనా, తదితర దేశములు, యుద్ధానంతర కార్యప్రణాళికలతో ముందుకు పోవుచుండగా బీదభారత దేశముమాత్రము తన దౌర్బల్యములకు దోహదమిచ్చుకుంటూ వెనకపడిపోతున్నది. ఈ యుద్ధభారమును భారతదేశము గూడా వహించింది. ఐతే, భారతదేశానికి మాత్రమే శాంతి సమయప్రణాళికలేదు. "భారతదేశానికి కావలసినవి నిర్మాతలుగాని, శాస్త్రకారులుకాదు." ఈ యుద్ధానంతరము భారతదేశములో ఈ క్రిందివసతులను అమలు జరుపవలయును. వ్యవసాయ అభివృద్ధి, దీనితో పాటు దానికి సంబంధించిన ఇతరవ్యాపంగములు, రసాయన పరిశ్రమాభివృద్ధి, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, దాని సక్రమ పంపకమూ,

2-వ పేజీ చూడుడు

భారతప్రభుత్వ పన్నువిధానం

బడ్జెట్ చర్చలో అసెంబ్లీసభ్యుల విమర్శ

ఢిల్లీ, మార్చి 6:—కేంద్ర శాసనసభయందు నేడు బడ్జెటు చర్చ టి. వి. అవనాశలింగం చెట్టిగారు (కాంగ్రెసు) ప్రారంభించి, ప్రభుత్వంవారి వస్తుకంట్రోలు విధానమును విమర్శించిరి. దీనివలన సరకు పేదవారి కందకుండా "బ్లాకుమార్కెటు" లోనికి పోతున్నదనిరి.

బ్లాకుమార్కెటులో చేసిన "బ్లాకుమనీ" అదాయమును పెద్దవ్యాపారస్తులు ప్రభుత్వంతోగూడ పంచుకొనుటకు యిష్టపడుట లేదు. మోసము లంచగొండితన మెక్కువగుచున్నవి. దానిని నివారించుటకైన భారతీయోద్యోగులపై కేసునుచేసి, యూరోపియను ఉద్యోగులను విడచిపెట్టుచున్నారు. పెద్దవ్యాపారస్తులు "బ్లాకుమనీ" చెప్పనవసరం లేని నిధులలో నుంచి అధికలాభాల పన్ను నుండి తప్పించుకొనుచున్నారు. దేశంలో నైతికాధిక్యత గల ప్రభుత్వం స్థాపించిన గాని కంట్రోలు సవ్యంగా నిర్వహింపబడదనిరి- కోయంబత్తూరులో ప్లేగు విపరీతంగా ప్రబలియుంటే నివారణకు మందు రాగా అది మిలిటరీవారికి ప్రత్యేకించబడుచున్నదనిరి.

యూరోపియను పార్టీ నాయకుడగు సర్ హెన్రీ రిచర్డ్సనుగారు, జీవితవ్యయ ప్రమాణం యింకను హెచ్చుకుండా చేసి, ప్రభుత్వంవారు తగ్గించగల్గినచో యిప్పుడు విధింపబడిన పన్నులభారమును భరింపగలరనిరి. ప్రభుత్వంవారు యేర్పాటు చేయుచున్న వివిధశాఖలు ఉద్యోగాలను తగ్గించి వ్యయం వృథాకాకుండా చూసుకోవాలి బెంగాలు క్షామానికి తగిన సదుపాయాలు ఆర్థికసభ్యుడు చేసెనా! (వినుడు, వినుడు.) బెంగాలువంటి దురదృష్ట రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థికసదుపాయ మేదయినా కేంద్రప్రభుత్వం చేయాలి. యుద్ధానంతర పునరుద్ధరణ స్కీము లేనిగూడ వాటివల్ల లాభం పొందే ప్రజలు, ఎక్కువ పన్నులకు కేంద్రప్రభుత్వ కంట్రోలు అధికారాలకు, అంగీకరించండి ప్రయోజనకారిగ నుండజాలవు.

రక్షణార్థుల పేరిట దండుగ

సర్ యామీనుఖానుగారు (ము. లీగు) ప్రభుత్వోద్యోగులసంఖ్య జీతాలు తగ్గించి, ఉన్నతోద్యోగుల జీతాలలో ¼ వంతు యుద్ధబుణాలలో దాచుకొనేటట్లు చేయాలనిరి. బర్మారక్షణార్థుల సహాయం పేరిట రూ 3 కోట్లు ప్రత్యేకించి విరజిమ్ముచున్నారు. అనేకమంది ఆ పేరిట తీసుకొంటున్నారనిరి. వారికి 3 కోట్లు యిచ్చి బెంగాలు కరువుకి 1½ కోట్లు మాత్రం ప్రత్యేకించుట, ప్రభుత్వ మనోత్త్వమును నల్లడి చేయుచున్నదనిరి.

జపానుపై యుద్ధానికి ఇండియాజనాన్ని కూలీలను యిస్తు చాలకష్టపడుచుండుట చాలును ఇండియాలోనున్న విదేశీసైన్యానికి విమానాశ్రయాలకు ఖర్చులేమి ఇండియా ప్రభుత్వం భరించరాదని యామీనుఖానుగారనిరి.

ఆర్థికసభ్యుని హృదయం రాయివంటిది

జన్నుదాసు మెహతాగారు, ఆర్థికసభ్యుని కష్టు చాల తీక్షణమైనవనిరి.

2 వ పేజీ చూడుడు

దక్షిణరష్యా రంగంలో సోవియట్ పురోగమనం

నాజీసేనలకు దారుణనష్టం

బర్లిను, మార్చి 6:—

దక్షిణ రష్యారంగములో రష్యనుసేనలు బాగా విజృంభించినవనియు, షెపెటోవ్కాకు పడమరగాను ప్రోస్కురోవుకు ఉత్తరంగాను ఛాలా ముందుకుపోవుచున్నవని నేడు జర్మనువార్తాసంఘము ప్రకటించింది.

4 వేల జర్మనులు పత్తాలేదు

మాస్కో, మార్చి 6:—

షెపెటోవ్కా దాటి ముందుకుపోవుచున్న రష్యనుసేన (1) విన్నెట్సు (2) జ్బారాగ్ (3) లూనోట్సీ, (4) నొవోయీ సెలో అను ముఖ్యమైన రైల్వేపట్టణములను (1) ఫ్రీద్రిఖూకా (2) బ్రిట్సేవ్ అను పట్టణములను ఆక్రమించెను. ఈవిధంగా యీ పట్టణమును ఆక్రమించుటవల్ల ప్రోస్కురోవు నుంచి టార్నోపోలుకు పోయెడి రైలుమార్గమును రష్యనులు ఛేదించినట్లయినది. ఈ రైలుమార్గంమీద నున్న (1) వాయిటోట్సీ (2) నాత్మేనిచీ అను స్టేషనులు కూడా రష్యనులస్వాధీనమైనవి. మోకీట్సేవద్ద జర్మను సైనికులను చాలా మందిని రష్యనులు ముట్టడించివేసిరి- టిమోఫిపోలువద్ద మరొక జర్మను కాల్బలమును ముట్టడించి రష్యనులు రూపుమాపిరి. ఒకచోట 4 వేల జర్మనులు రూపుమాపబడిరి.

బిలోగోరోడ్కా ప్రాంతంలో యుద్ధం చాలా తీవ్రంగా జరుగుతోంది. జర్మనులు చాలా తిరుగుదాడులను చేస్తున్నారు. గాని, విశేషనష్టముల పాలై పారిపోతున్నారు. మార్చి 4 తేదినుంచి లెక్కవేస్తే 15 వేల మంది జర్మనులు హతులైరి. 8 వేల మంది పైదీలుగా పట్టువడిరి.

ఒడెస్సా-లోవ్ రైలుమార్గానికి ప్రమాదం

రష్యనుసేనలు ఒడెస్సా-లోవ్ రైలు మార్గమును సమీపించుచున్నవి. రష్యను ఫిరంగులబారులో యిప్పు డారైలుమార్గమున్నది. టార్నోపోలుకు యీశాన్యంగా 18 మైళ్లలోను ప్రోషురేవుకు ఉత్తరంగా 20 మైళ్లలోను రష్యనుసేన ఉన్నది.

రష్యనులు పట్టుకొన్న పట్టణములలో ముఖ్యమైనట్టి పెష్నిచెట్సు అనునది టార్నోపోలుకు ఉత్తరంగా 24 మైళ్లలో ఉన్నది. ఇంకా కొలది గంటలలోనే ఒడెస్సా-లోవ్ రైలుమార్గమును రష్యనుసేన ఛేదించగలదని కూటమి ప్రత్యేక విలేఖరి తెలియజేయుచున్నాడు. అందువల్ల 7½ లక్షల జర్మను సేన ఇచటినుండి వెనుకకు పారిపోవుచున్నది. రష్యనుసేనానులు సాగించుచున్న యీ దండయాత్ర చాలా అద్భుతమైనది.

అమెరికాకు పెట్రోలుకొంత

మరొక ప్రపంచ సంగ్రామ బీజము

వాషింగటను, మార్చి 6:—

పర్షియన్ సింగుశాఖనుండి అరేబియా మీదుగా మధ్యధరా సముద్రతీరంవరకు సెయ్యి మైళ్లు పొడుగున తూములను ఏర్పాటుచేసి, పర్షియాలోని కిరసనాయిలు గనులనుండియు, అరేబియాలోని కిరసనాయిలు గనులనుండియు మధ్యధరా సముద్రతీరమున కిరసనాయిలును ఆ తూములనుండా ప్రవహింపజేసి అచట శుద్ధచేసి రవాణాచేయుటకు బ్రహ్మాండమైన ప్లాను అమెరికా ప్రభుత్వం తయారు చేసింది ఈ ఏర్పాటువల్ల మధ్యప్రాచ్యంలోని యావత్తు కిరసనాయిలును రష్యాలోని కిరసనాయిలును ఒక్క అమెరికను వ్యాపారాధికారము క్రిందకు రాగలదు. మధ్యప్రాచ్యంలో అక్షరాజ్యాలకు మూసెగనులు ఏమీన్నీ లేవు. రష్యా అమెరికా ఇంగ్లాండు మూడురాజ్యాలు యీ కిరసనాయిలు సప్లయి అంతటికి భాగందులనుటచేత అంతర్జాతీయాధికార ప్రాబల్యమంతయు వీరిచేతుల్లోనే ఉండగలదు. ఈవిధంగా సర్వాధికార నియంతృత్వమును యీ కిరసనాయిలు సప్లయి విషయంలో వహించుటచేత ఫాసిస్టు పద్ధతులనే అమెరికా అవలంబించుచున్నట్లుగా నున్నదని అమెరికాలో ప్రముఖులు ఆక్షేపించుచున్నారు. ఈ శ్వేతపత్రము పెట్రోలియం పరిశ్రమవారి కౌన్సిల్ వారిచే ప్రకటింపబడెను- ఈ కౌన్సిలు ఇప్పుడు వారిచే ఏర్పాటుచేయబడిన సలహాసంఘమై యున్నది. ఇప్పుడు వారి ప్లానులను బట్టిచూచి ఖండిస్తూ యిదంతా ఫాసిస్టుపద్ధతిగా ఉన్నదని వర్ణించుచూ యీ సలహా సంఘమొక శ్వేతపత్రము నేడు ప్రకటించింది. స్వతంత్ర అమెరికను సంస్థలకు యీ వ్యాపారము విడిచిపెట్టకుండా అమెరికా ప్రభుత్వమే నిర్వహించడం సామ్రాజ్యకాంక్షను సూచించుచున్నదని వర్ణించిరి. ఇందువల్ల అంతర్జాతీయ వివాదములు అనేకము తలెత్తి క్లిష్ట సమస్యలు ఏర్పడగలవు. ఇది మరొక ప్రపంచ సంగ్రామమునకు యిప్పుడే బీజములు నాటుచున్నది. రాబోయే మరొక సంగ్రామంలో అమెరికాకు మిత్రరాజ్యాలుగా ఎవరుండాలని అమెరికా ప్రభుత్వం కోరుచున్నది, అంతర్జాతీయ శాంతి గ్రహితలకు యీ యే రాజ్యాలు సమష్టిగా పూనుకోగలవు, (రాయిటరు)

గుడ్డివాని నేర్పు

సూరత్, మార్చి 6:

సిరాజ్ అహమ్మద్ ఖాయ్ బ్రాయ్ అనే 20 సంవత్సరాల యువకుడున్నాడు. ఇతనికి 3 వ ఏటనే రెండు కళ్లూపోయినవి. కాని బ్రెయిలేసుపద్ధతి ననుసరించి చదవటం వ్రాయడమే కాక నిమిషానికి 150 మాటల చొప్పున టైపుగూడాచేయగలడు. ఇతను బొంబాయి బిట్టోరియా మెమోరియల్ స్కూలులో ఇంగ్లీషు, ఉర్దు, లెక్కలు నేర్చుకొన్నాడు. ఇతను ఎంతో పోరుపెడితేగాని ఇతనికి టైపురైటింగు నేర్పలేదు. దేశంలో అనేకప్రాంతాల్లోని విద్యార్థులతో ఇతను ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుచున్నాడు. ఈ దేశంలో అమెరికాలోకి మల్లేనే గుడ్డివారంటే ప్రజలు ఎక్కువ సానుభూతి చూపుతారనీ అమెరికాలో గుడ్డి ఆతడు ఫలానాచోటికి వెళ్తున్నానని కాగితంమీద వ్రాసి కోటుకు తగిలించుకొంటే ఇతరులు సహాయం చేస్తారనీ చెప్పాడు.

S. S. S.

IN CASE
BUSINESS SLACKENS, PRICES FALL,
YOU GO SICK
SECURE YOUR FUTURE NOW

Buy
National Savings
Certificates.

S. S. S. 3.

కావలెను

ఒక సెకండరీగ్రేడు టీచరు, ఒక హెడ్మాస్టర్ గ్రేడు టీచరు కావలెను. హోలోమోపతి మెడికల్ హాల్, కోటపాడు పోస్టు, చోడవరం (S.O) విశాఖపట్నం జిల్లా.

పేరుమార్పుకు పబ్లికు నోటీసు

నాదత్తతచెల్లకూడదని, రాజమండ్రి సబు కోర్టువారివల్ల యెంచబడినదిగావున, తూర్పుగోదావరిజిల్లా కపిశేశ్వరపురం కాపు రస్తులు, కమ్మవారు, లేటుగన్నమని, జానకి రామయ్యగారి, దత్తపుత్రుడుగా వ్యవహరించ బడుచున్న గన్నమని అచ్యుత రామయ్య నయిన నేను యింతటినుంచి లొల్ల కాపు రస్తులయిన బొబ్బా వెంకట్రాయుడుగారి కుమారుడు అచ్యుత రామయ్యనని వ్యవహరించు కొందును. గావున ఇందుమూలముగా పబ్లికు నోటీసు యివ్వడమయినది.

యింతవరకు గన్నమని అని వ్యవహరించిన బొబ్బా అచ్యుత రామయ్య వ్రాలు,
కపిశేశ్వరపురం, 15-3-1943.

నోటీసు

శ్రీకాకుళం సబుజడ్జికోర్టులో
B.S.C. O. S. 12/1931
C. S. C. E. 655/1943

వాద్లు:—తంగుడు మృత్యుంజయం వగైరా.
ప్రతివాద్లు:—సర్వపరపు క్రిష్ణమూర్తి నాయుడు వగయిరా.

ఈనెంబరు డిక్రీ మొత్తం దర్శిలా వడ్డీ, కోర్టుఖర్చులు వగ ప్రతివాదులవల్ల రాబట్టుకొనేది॥ ప్రతివాదులు॥ విశాఖపట్నం జి॥ పాతపట్నం సబు॥ యిలాకా పర్లాకిమిడితా॥ తెంబూరుయుతా కొర్నవాడ ఖండం బా॥ హరిబ్వారంగ్రామంలో వెంకన్నాయుడుపేర సర్కారు లెక్కలలో నెం. 3 రు, పట్టా నమోదైన సాలు 1-రు 317-6-11 లు శిస్తుచెల్లె మెట్ట య 56-2ట్లున్ను పల్లం య 77-96 ట్లున్ను వెరగా య 134-24 ట్లు పరిమితి గలిగినటువంటి జి॥ జి॥ భూములు పైకోర్టువారివలన 17-4-44 తేదీన 11 గం॥ లు॥ వేలంకాబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.

శ్రీకాకుళం 28-2-44 } కోకా అప్పారావు, డిక్రీహోల్డరుతరపు అడ్వకేట

మెండరు నోటీసులు

ఇందుమూలమున తెలియజేయునదేమనగా, 1944-45 సంవత్సరమునకు కాకినాడ పోర్టు కస్టర్ సెన్సీ బోర్డువారి యీదిగువ నుదహరించిన సామానులు వగైరా సప్లయి చేయుటకుగాను మెండర్లు పిలువబడినవి.

కాకినాడ పోర్టు ఆఫీసరువారివద్ద మెండరు ఫారములు మరియు సామానుల లిస్టు, ప్రతి అయిటముయొక్క ఒక్క పెట్టుకు ఒక రూపాయి చొప్పున రొక్కము పంపించి దొరకును.

(1) ఇంజనులకు ఉపయోగపడే సామానులు.
(2) "మనిల్లా" లేక "సిసల్" మరియు కొబ్బరితాళ్లు.
(3) లోహపు సామానులు, తదితర సామానులు.
(4) రాతుసిజొస్తు.

తదితర వివరములకు కాకినాడ పోర్టు ఆఫీసరువారికి వ్రాసి తెలిసికొనవలెను.

కృష్ణాజిల్లా తిరువూరుతాలూకా

వూటుకూరు వగయిరా యస్టేట్సు యిలాకా అట్టప్రగడ గ్రామంలో యీదిగువ తప్పిలు దాఖలా య 1172-64 ట్లు ఏరియా గల పర్వతములు నేలభూమియందు గల ఫారెస్టులోని ఫలపుష్కలములు అనగా వేపలు, చింతలు, రేగులు, యీదులు, కరక్కాయలు, తాళ్లు, కుంకుళ్లు, సీతాఫలము, నెలగ, యేపెట్టు, వెదురుగాక, మిగతా వంటచెరుకు సంబంధించిన అడవికంటి కట్టె నరుకుకునే హక్కును విక్రయించదలచినారు. గనుక కావలసినవారు ది 31-3-44 తేదీలోగా యీదిగువ అడ్రసుకు లీలు వేసి కవర్లలో మెండర్లు పంపుకోవలెను. సదరు కవరుపైన అట్టప్రగడ ఫారెస్టు మెండరు అని వ్రాయవలయును. కట్టె నరుకుకొనుటకు 2 సంవత్సరములు మైము యివ్వబడును అడవి చూచుకోదలచినవారు జెడబాలనుండి తిరువూరురోడ్డుమీద కొండూరు గ్రామంలర్సు బంగళాదగ్గర దిగి చూచుకోవచ్చును.

నెం.	బ్లా.	నెం.
314	1030-0	నేలకోట, పెద్దగట్టుపగ్గరా.
328	140-0	పెండ్లికొడుకుపట్టు.
248	2-64	పొలతిరాళ్లగోడు.

1172-64 ట్లు

మెండరు పంపుకోవలసిన అడ్రెసు:—
జమీందారిని, ఆఫ్ వూటుకూరు వగయిరా ఎస్టేట్సు, తిరువూరు, 2-వ, టెలిఫోన్ నెం. 22, టెలిగ్రాఫ్ వర్డ్సు, మద్రాసు.

గంటల పంచాంగం

స్వభాను సం॥ ఫాల్గుణ శు॥ చతుర్దశి 1944 సం॥ మార్చి 8 బుధవారము

బు॥ చతు రా 3-49 మఘ తె 4-5 వర్జ్యం మ 2-46 ల 4-32 కు.

శు॥ పూర్ణిమ మార్చి 9 గురువారం

గు॥ పా తె 5-58 పూర్వ తె 6-44 వర్జ్యం మ 12-58 ల 2-45 కు.

ఆంధ్రపత్రిక

స్వభానుసం॥ ఫాల్గుణ శు॥ చతుర్దశి
బుధవారము

ఆంధ్రోత్సవాలు

చెన్నపురి ఆంధ్రవిద్యార్థి విజ్ఞాన సమితివారు ఫిబ్రవరి 24 మొదలు 28 వరకు అనుదినకార్యక్రమంతో ఆంధ్రవిజ్ఞానమహోత్సవాలను జరిపారు. ఆంధ్రచరిత్ర, ఆంధ్రపరిశ్రమలు, ఆంధ్రసారస్వతము, ఆంధ్రపత్రికలు, ఆంధ్రకళల సొంపు వెంపులను గురించి ఆయాశాఖలలో నిష్ణాతులైనవారిచేత ఉపన్యాసాలు ఏర్పాటు చేశారు. వక్తృత్వం, వ్యాసరచన, సంగీతాభినయాదులలో పోటీలు జరిపి కృతార్థులైనవారికి బహుమతు లిచ్చి ప్రోత్సహించారు. ఇదేసమయంలో మచిలీపట్టణంలో ఆంధ్ర నాటక కళాపరిషత్తు సమావేశమై ఆంధ్ర నాటక రంగోద్ధరణను గురించి తీవ్రంగా చర్చ చేసింది. నటావతంసులు, కళాకుశలు రనేకులు పరిషత్తు వారిచేత సత్కరించబడినారు.

మార్చినెల మూడు నాలుగు తేదులలో మచిలీబందరులోనే శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను ఆంధ్రోత్సవాలు కూడ జరుపబడినవి. ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గురించీ, ఆంధ్రమహాసభ నిర్మాణ కార్యక్రమాన్ని గురించీ ఉపన్యాసాలూ, హెచ్చరింపులూ జరిగినవి. ఇలాంటి సభలు అప్పుడప్పుడు, అచ్చటచ్చట ఆంధ్రదేశం అంతటా జరుగుతూనే వున్నవి. ఆంధ్ర విజ్ఞానాభివృద్ధికి ప్రబోధాత్మకమైన ఈ సభలూ, సమావేశాలూ ప్రయోజనకారులే; కాదనలేము. కాని, వీటి ప్రయోజనం పరిమితమని మాత్రం అంగీకరించక తప్పదు. ఈ సభలవల్లా, ఉత్సవాలవల్లా ఆంధ్రప్రజా హృదయంలో రేకెత్తిన ఉత్సాహశక్తిని కూడగట్టి ఆంధ్రాశయసిద్ధికై స్థిరమైన, నిర్మాణాత్మకమైన పీఠులపెంట నడిపే నాయకులు లేకున్నారు. రాష్ట్రమంతటా శాఖోపశాఖలుగ విస్తరించి, ఆంధ్రులు ఆ బాలగోపాలాన్ని ఒక్కత్రాటిపైన నడపవలసిన బాధ్యత ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధికి పాటుబడవలసిన ఆంధ్ర మహాసభపైనవున్నది. కాని, ఈ సంస్థ ఇంకనూ అందుకు చాలినంత అంగబలాన్నీ, ఐకమత్యాన్నీ సమకూర్చుకొనవలసినట్లే కనుపిస్తుంది. బ్లారిలో ఆంధ్రమహాసభ జరిగి దాదాపు ఐదుమాసములు కావస్తున్నది. ఆంధ్రమహాసభా తీర్మానాలను ఆచరణలో పెట్టడానికి దీక్షాకలితమైన ప్రయత్నం ఇంతవరకు జరిగినట్లు తోచదు. పైపెచ్చు, ఆంధ్రమహాసభ కార్యకర్తలలోనే తీవ్రమైన విభేదాలు పొడచూపినట్లు మొన్న బందరులో ఆంధ్రోత్సవ సందర్భంలో జరిగిన బహిరంగోపన్యాసాలవల్ల వెల్లడిఅయింది.

ఆంధ్రరాష్ట్రనిర్మాణ మింకా ఆదర్శప్రాయంగా వుండగానే, మద్రాసులోని తమిళులు కొందరప్పుడే ఆంధ్రాశయాలను విరోధించటానికి కూడబలుక్కుంటున్నారు. చెన్నపురం యావత్తూ తమదే ననీ, ఆంధ్రులీ నగరాన్ని ముఖ్యపట్టణంగా చేసుకోటానికి అవకాశం వుండరాదనీ, మద్రాసు కార్పొరేషను భవనంమీద తమిళ రాజ్యపతాకాన్ని ప్రతిష్ఠించాలనీ, మళ్ళీ మాట్లాడితే తిరుపతివరకు కూడా తమిళరాజ్యమే ననీ గత ఫిబ్రవరి 27-వ తేది 'తమిళరాజ్య' పార్టీసభలో తీర్మానించారు. 'తమిళ ఇశై' సభవారిదివరకే తమిళులు తెలుగుపాటలను పాడరాదనీ, మద్రాసు రేడియోలో సగభాగం తమిళంలోనే పాడాలనీ నిర్ణయంచేశారు. శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారి వంటి జాతీయవాది సైతం ఈ సభోద్దేశాలను ఆమోదించాడు. 'తమిళ ఇశై' సభ కేవలం 'కమ్యూనల్' సంస్థగా చెప్పకోటానికి సిగ్గు చెందవలసిన పని లేదని నిన్న శ్రీ యి వి. రామస్వామినాయకరుగారు ప్రకటించారు. మదరాసు పాఠశాలల్లో తెలుగు బాలబాలికలు మాతృభాషలో విద్యనభ్యసించే యోగ్యత లేదు. మదరాసు కార్పొరేషను, మదరాసు రేడియో వారిప్పటికే తెనుగువారిపై నవతితల్లి కూరిమిని కురిపిస్తూవున్నారు. ఐనా 'తమిళ రాజ్యపార్టీ'వారి తీర్మానాలను జూచి ఆంధ్రులెవ్వరూ బెదరవలసిన పనిలేదు. వాస్తవిక పరిజ్ఞానమూ, విశాలహృదయమూ, దూరదృష్టీ బాధ్యతాయుత బుద్ధి గలిగిన తమిళ పెద్దలనేకులు ఈ సభాశయాలను సానుభూతితో పరికించరని మేము విశ్వసిస్తున్నాము. ఐనప్పటికీ, ఈ దుష్ప్రచారం ఇంతటనైనా అరికట్టబడని పక్షంలో ముందుముందనేక అనర్థాలకు దారి తీస్తుందని మాత్రం హెచ్చరిస్తున్నాము. ఆంధ్రులు యావన్మందీ ఈ సమయంలో తమతమ విభేదాలను కట్టిపెట్టి, బందరు ఆంధ్రోత్సవ సందర్భంలో జరిగిన వెలితి ప్రసంగాల కింతటనైనా స్వస్తిచెప్పి, ఆంధ్రమహాసభను బలపరచి, చెన్నపురంలో ఆంధ్రుల హక్కులను సంరక్షించటానికీ, ఆంధ్రాశయాలకు ఇరుగుపొరుగువారు అడ్డురాకుండా వుండేందుకూ సర్వవిధాలా పాటుబడటం అవశ్యకర్తవ్యం.

నెహ్రూకమిటీ నివేదిక

ప్రభుత్వంవారు యోచిస్తున్నారు

ఢిల్లీ, మార్చి 6:—

పండిత జవహరిలాలు నెహ్రూగారు అధ్యక్షులుగా నుండిన జాతీయ పునరుద్ధరణ సంఘంయొక్క చర్చలు, తీర్మానాల ప్రతి ప్రభుత్వంవారి వద్ద నుందని, కె. ఎస్. సుబ్బరాయగారి ప్రశ్నకు ప్రత్యుత్తరంగా సర్ అజీజుల్ హకుగారు అసెంబ్లీలో చెప్పిరి. వాటిని శాస్త్రీయపరిశ్రమల పునరుద్ధరణ కార్యక్రమం కుపయోగించుకుంటారా యని అడుగ, అందలి సూచనలన్నింటిని ప్రభుత్వంవారు ఆలోచింతురని తెలిపిరి.

మదరాసులో కట్టెల కొరత

ఇండియా ప్రభుత్వానికి తెలుపనే లేదట

ఢిల్లీ, మార్చి 6:—

చెన్నరాష్ట్రానుంచి కట్టెలు కొరతగా నున్నవని ఇండియా ప్రభుత్వానికి మదరాసు ప్రభుత్వంవారు తెలుపనేలేదని కె. సూర్యనారాయణస్వామిగారడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరంగా నేడు అసెంబ్లీలో తెలుపబడెను.

30 మతడికిమించి విందు చేయరాదు

మదరాసు, మార్చి 6:—

బియ్యం వంటకములుచేసి 30 మందికిమించి విందుచేయరాదని ప్రస్తుతం మదరాసు రేషనింగు అర్థరు ఉత్తరువు మదరాసులో హోటళ్ళన్నింటిపై గలదు. ఇప్పుడా వుత్తరువు రేషనింగు గల యితరపూర్వన్నింటియందుగూడఅమలుజరుపబడునని ప్రభుత్వ ప్రకటన తెల్పుచున్నది.

తిరుపతి దేవస్థానపు కళాశాల

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు

తిరుపతి దేవస్థానపు ఆదాయమునుండి విద్యార్థులనుట నివసించుచు విద్యాభ్యాసముచేయు నొక కళాశాలను స్థాపించుటకు ప్రస్తుతపు మద్రాసు గవర్నమెంటువారు తలపెట్టుట నాకు చాల సంతోషమును కలుగచేయుచున్నది. కళాశాలలు తక్కువగానున్న ఆంధ్రదేశములో మరి యొక కళాశాల స్థాపించబడుటకు ఆంధ్రులెల్లరు సంతసించవలసినదే. తిరుపతి వెంకటేశ్వర స్వామివారికి భక్తకోటియగు భారతీయులు సమర్పించు ద్రవ్యమును మన యువకుల విద్యాభివృద్ధికై ఖర్చుపెట్టుట సరియైన పనియేగాని మురోకటికాదు. దానిని సంస్కృతముకొరకు మాత్రమే ఖర్చుపెట్టవలెనుగాని ప్రస్తుత కాలపు విద్యకు ఖర్చుపెట్టకూడదని కొందరు చేయువాదము అర్థములేనిది. దీనిని వ్యతిరేకించుచు హిందూ పత్రికలో వ్రాయబడిన సంపాదకీయము Cgal quibbles తో న్యాయశాస్త్రకుతర్కములతో నిండియున్నది. ఈ స్థాపింపబోవుకళాశాల ప్రజలకందరికి సుపయోగపడవలెను గాని సంస్కృతపాండిత్యమును సంపాదించదలచిన బహు కొద్దిమందికి మాత్రమే యుపయోగపడుచూడదు. ఇప్పుడు ప్రజలకు కావలసినవి నవీన పద్ధతుల మీద నిర్మాణము గావింపబడి నవీన విద్యనమునిచ్చు కళాశాలలు. అందులో సంస్కృతవిద్యకు కొంత ప్రాధాన్యమివ్వవచ్చును. వృత్తివిద్యకూడ నేర్పవచ్చును. ఎలెక్ట్రికల్ మెకానికల్ ఇంజనీరింగు వంటివాటిని విద్యాప్రణాళికలో చేర్చవచ్చును. అంతేగాని వట్టిపాతకరకుపండితులను తయారుచేయుటకు గాక నవీనవిద్య నిచ్చుటతోడనే ఆ దేవుడిద్రవ్యము మైలపడిపోవునని యనుకొనుట దుర్భ్రమ. ఎక్కువమందికి ఎక్కువ లాభము ప్రస్తుతకాలానుగుణ్యముగ కలుగుట కాద్రవ్యము నుపయోగించుటయే ఈశ్వరునికి ప్రీతి కలుగచేయు కార్యము. అదియే నిజమైన మత ధర్మమ. ఇంకొకటి కూడ నాకు సంతోషమును కలుగచేయుచున్నది. అదియేమనగా ఈస్థాపించబోవు కళాశాలలో అన్ని వర్ణములవారిని, అన్ని మతములవారిని చేర్చుకొనుటయన్నది. వెంకటేశ్వరస్వామి అని పేరున మన హిందువులు ఆరాధించు దేవుడు సర్వమానవుల దేవుడు. ఆయనయే ముసల్మానుల అల్లా, క్రైస్తవుల యహోవా అయ్యున్నాడు. ప్రత్యేక మతముల, ప్రత్యేకపాఠశాలలు యెంత త్వరితముగ రద్దు చేసి సర్వమతముల యువకులకును సమష్టి విద్యాశాలలు స్థాపించినచో దేశములో జాతీయభావము వృద్ధిపొందును. (Denominational) ప్రత్యేక మతములవారి ప్రత్యేకపాఠశాలలు జాతీయతకుపద్రవకరముగ నున్నవి. మతము పేర జాతీయతను భంగపర్చుచున్నాము. హిందూ విశ్వవిద్యాలయములో ముసల్మానులు, క్రైస్తవులు ఆలీఘరు విశ్వవిద్యాలయములో హిందువులు క్రైస్తవులు చేరుటయే మన జాతీయాభివృద్ధికి తోడ్పడును. క్రైస్తవ మిషనరీలు స్థాపించిన క్రైస్తవకళాశాలలలో హిందువులను ముసల్మానులను చేర్చుకొనుట మనము అనుకరించవలసిన విషయము. కావున మనము ఆరాధించు దేవునియొక్క ద్రవ్యము సర్వమానవులకు మతవిచక్షణలేకుండ వినియోగించుటవలనే మనదృష్టి విశాలముకాగలదు. తిరుపతి దేవస్థానమును స్థాపించిన ప్రథమస్థాపకుల యుద్దేశ్యమేమై యుండునదియ అప్రస్తుతప్రసంగము. ఆస్థాపన కాలపు భావములు ఇప్పటికి సరిపోవుగావున వాటితో పనిలేదు. ఈ కళాశాల స్థాపనయైనచో భక్తకోటి సంతోషించునే గాని భక్తకోటియొక్క విరాళములు సమర్పణలు తగ్గునని తలచుట కెట్టికారణము లేదు. కావున ప్రస్తుత అడ్వైజర్లు ప్రభుత్వమువారు ఈ కళాశాలాప్రయత్నముచేయుచున్నందుకు సంతోషించుచున్నాను.

జపాను కేంద్రాలపై మిత్రవిమానదాడి

బర్మా రంగంలో అమెరికను సేనల పురోగమనము

న్యూఢిల్లీ, మార్చి 6:—

గత వారాంతాన చిన్ కొండలలో ఒక జపాను విమానం చాలా ఎత్తున కనిపించింది కొండలను దాటేదాటుటంతోనే మిత్రవిమానాలు దాన్ని ప్రేల్చివేసినయి. అది నుంటలు నుండుతూ క్రిందకు పడిపోయింది

అమెరికన్ కాల్బలం, అమెరికనులచే తిప్పీదు నొందిన నైవానేసలతో వుత్తర బర్మాను తిరిగి మిత్రవశం చేసుకోవటానికి స్టిల్వెల్ సేనాని ప్రారంభించిన దండయాత్రలో తొలి పర్యాయం పాల్గొన్నదని స్టిల్వెల్ ఇండియా కార్యాలయ ప్రకటన తెలుపుతోంది. జనరల్ ఫ్రాంకు మెరిల్ అధ్యక్షతన అమెరికన్ సేన వాలాబంగ చుట్టుముట్టి శత్రువుకు చాలా నష్టం కలిగించింది. ఇటు వాలాబం, అటు మెయింగ్వాన్ మిత్రవశమవటంతో రెండువేలమంది జపాను సైనికులు కత్తిరవ్యూహంలో చిక్కుకున్నారు. మరియొక నైనాసేన రిటూగాన ఫ్రంట్లో ఆక్రమించి వాగాబ్లాంగ్ లో శత్రుశేషాన్ని నిర్మూలించినమీదట లాషాగావద్ద ఒక శత్రుసేనను చుట్టుముట్టి దక్షిణంగా పురోగమిస్తోంది.

పోర్టుహెడ్లు ప్రాంతంలో ఫిబ్రవరి 29 వ తేదీన మరునాడూగూడా మిట్కిన్యా సంప్రాబంరోడ్డున కుత్తరంగా జపానుసేనపై చాటుమాటున దెబ్బదీసెను.

ఆరకాన్‌లో గస్తీపర్యటనలు

మాంగ్డాపు దక్షిణంగా తిరుగుతూన్న మనగస్తీదళం ఒకటి జపాను ముఖాలైనట్టు కలిగించెనని ఆగ్నేయ ఆసియా కమాండు ప్రకటన చెబుతోంది. బుథిడాంగ్ పు వుత్తరమున శత్రుఫిరంగుల కాల్పులతప్పితే ముఖ్యరంగమందు శాంతంగానే వుంది. కెలడన్‌లోయలో నదికి తూర్పు దేశపు క్రాక్టాపు ఎదురుగా జపానుసేన పంపలసం హెచ్చుగానే వుంది.

మార్చి 5 వ తేదీ రాత్రి మిత్రవిమానాలు భామోపట్నంపైనా ఆ క్రితం రాత్రి దక్షిణ బర్మాలోని విమానాశ్రయాలపైనా బాంబులు వర్షించినయి. పెద్ద పెద్ద మంటలు లేచినయి. చింద్విన్, చిన్ కొండలలోనూ, శత్రుసన్నద్ధయి మార్గాలపైనా, ఆయుధాగారాలపైనా బాంబులు వేయబడినయి. రైలుఇంజన్లకు, నౌకలకు, ఆయుధాగారాలకు చాల నష్టం కలిగింది. కుమ్మెను పంతెన నాశనమైంది.

బర్మాలో మిత్రపురోగమనం

న్యూఢిల్లీ, మార్చి 7:—

మెయింగ్ కావ ముఖంగాపోయే మెయిను రోడ్డున వాలాబంకు రెండుమైళ్లు పశ్చిమంగా అమెరికను సేనలు రోడ్డుకు అడ్డ ఆదారిన వచ్చిన శత్రుసేనలన్నిటిని సంహరించుచున్నవి. కత్తిర వ్యూహంలో చిక్కిన శత్రుసేనలపని పట్టుచున్నవి.

ఒక జైనాసేన వాలాబం వైపుకు పోవుచున్నది. కొన్ని సేనలు మెయింగ్వాన్‌కు దక్షిణంగా పోవుచున్నవి. మరికొన్ని ఉటూగా వైపుకు పోయి మెయింగ్‌కాంగ్ వైపు విడియుచున్నవి. ఈ రెండు గ్రామాలు తొలాయనది దక్షిణపు ఒడ్డున నున్నవి.

నెల్లూరుజిల్లా ప్రియుత బత్తిన రామకృష్ణారెడ్డిగారి పెరోలు నేడు 4-3-44 తేదీ నుండి ఒక నెలరోజులు పొడిగింపబడినది.

బెజవాడలో కిసాను సభ

ఆహ్వానసంఘాధ్యక్షుని ప్రకటన

బెజవాడ, మార్చి 6:—

6 వ తేదీ 'ఆంధ్రపత్రిక' లో "అఖిల భారత రైతు మహాసభను ఏ నిమిషమైనా ఆపివేయవచ్చు" అనే శీర్షికక్రింద స్వకీయ విలేఖరి పంపినవార్త సరియైనదిగాదు. వైస్రాయుగా మాట్లాడిన విషయాలను గూర్చి పత్రికా ముఖాన జల్లడిచేయడం యే పత్రికా విలేఖరుల సాంప్రదాయంగాదు. అయినప్పటికిని 'ఆంధ్రపత్రిక' విలేఖరి పత్రికా సాంప్రదాయానికి విరుద్ధంగా, మాకు-స్థానికోద్యోగులకు జరిగిన సంభాషణల గూర్చి వున్నవీ, లేనివీకలిపి పంపినవార్త ఆంధ్రపత్రికలో ప్రచురించబడినందువలన నిజపరిస్థితుల గూర్చి మేము ప్రకటన చేయాల్సి వచ్చింది.

అసలు విషయాలు యివి

5-3-44 తే ఉదయం జిల్లా పోలీసు సూపరింటెండెంటు, డిప్యూటీ సూపరింటెండెంటు, సర్కిల్ ఇన్‌స్పెక్టరు, మునిసిపల్ కమీషనరు, హెల్తు ఆఫీసరు మహాసభజరిగే ప్రదేశానికి వచ్చారు. మహాసభను గూర్చి అనేకవిషయాలు మాట్లాడినమీదట, బెజవాడలో 1, 2 ప్రదేశాలలో కనపడిన అంటువ్యాధులను గూర్చి జిల్లా సూపరింటెండెంటు మాట్లాడారు. బెజవాడ అంతటకూ అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం వచ్చేటట్లయిన మహాసభను జరపడం మంచిదిగాదనియు, ప్రభుత్వం అలాంటిపరిస్థితుల్లో సభను అపచేయాల్సివస్తుందని చెప్పారు. మేము దానికి సమాధానంగా అలాంటి ప్రమాదం బెజవాడలో యేమీ యిప్పుడు లేదనియు, ఆ సందర్భంలో సభను ఆపుచేయాల్సిన అవసరమేమీ లేదనీ చెప్పాము. అదే విధంగా మహాసభకు వచ్చే వాలంటీర్లు కర్రలు పుచ్చుకోరాదని జిల్లా సూపరింటెండెంటు మాతో చెప్పినప్పుడు ప్రజలను సర్దడానికి, మహాసభను జయప్రదంగా సాగించడానికి వాలంటీర్లకు కర్రలు యెలాఅవసరమో చెప్పాము.

బెజవాడలో ఈ పదిరోజుల లోపల అంటువ్యాధులు ప్రమాదకరంగా వ్యాపించే ప్రమాదం లేనేమాత్రంలేదు. అందుచేత మహాసభను ఆపుచేయమనే ప్రశ్నేరాదు: మహాసభ తప్పకుండా జరుగుతుంది.

దేశరక్షణ కొరకు, అధికారోత్పత్తి కొరకు, రైతుసంఘాలు కృషిచేస్తుండడం వలన మహాసభను ప్రభుత్వం నిషేధించజాలకపోయినా, కొందరు స్థానిక ప్రభుత్వోద్యోగులనుండి కొన్ని అడ్డంకులు వస్తూవున్నమాట వాస్తవమైనా, వాటిని వున్నపిలేనిపత్రికల కెక్కించి, ప్రజల్లో గందరగోళం కలుగజేయడం ఆంధ్రపత్రిక విలేఖరికి లేదు మాత్రం తగదు.

చలసాని వాసుదేవరావు,
ఆహ్వాన సంఘాధ్యక్షుడు
అ. భా. రైతుమహాసభ.

[పై ప్రకటన చూ బెజవాడ విలేఖరి తెల్పిన విషయముల వేటినీ కాదనరేదు. అధికారులకూ సమావేశమైనట్లు జరిగిన సంభాషణలు సంబంధించి, మా విలేఖరి పంపిన వివరములు సరియైనవైనట్లుగూడ ఈ ప్రకటన తెల్పుచున్నది.]

మదరాసు, మార్చి 7:—

బెజవాడలో జరుగనున్న అ. భా. కిసాన్ సభ కమ్యూనిస్టు పక్షమువారు జరుపుచున్నదనియు, దానికి ప్రతినిధుల ప్రయాణ సౌకర్యములు తగ్గించబడుటనూర్చి కేంద్రశాసనసభలో విరామితీర్మానం చర్చింపబడుటయు, ఆ పైని కృష్ణాజిల్లా లో లాఠీలతో బస్సు ప్రయాణాలు నిషేధింపబడుటయు, సరుకరు లెరిగిన విషయమే. ఇంతవరకు ఈ సభపై కేంద్ర నిర్బంధములే అధికారులు విధించుచుండిరి. కాని ఆరోగ్యానికి భంగకరమగు పరిస్థితు లేర్పడినప్పుడు ప్రభుత్వాధికారులు సభను నిషేధించుటకు అధికారులు చెమడియరని యిప్పుడు అధికారవర్గములందు విచారింపగ తెలియుచున్నది.

నాభామహారాణి అపీలు కొట్టేశారు

ఫెడరలుకోర్టు నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 6:—

తన్ను అక్రమముగా నిర్బంధించినందుకై మదరాసు ప్రభుత్వంనుండి నాలుగు పోలీసు ఉద్యోగులనుండి నష్టపరిహారమును కోరుతూ నాభామహారాణి ఫెడరలు కోర్టులో చేసిన అపీలును ఫెడరలు కోర్టు ప్రధాన న్యాయమూర్తి న్యా॥ సర్ వరదాచారియార్‌గారు కొట్టివేస్తూ తీర్పునొసగిరి. పై యిరువురు న్యాయమూర్తుల తీర్పుతో న్యా॥ సర్ జస్టిస్ బల్లాఖాన్‌గారు ఏకీభవించక అప్పీలెంటుకు 5000 నష్టపరిహారము మొదటినుండి వర్చులు బడయుటకు హక్కుకలిగియున్నట్లు తెలిపిరి. (అ. ప్రె.)

టర్కీ సంప్రదింపులు

1-వ పేజీ తరువాయి

అంతా టర్కీ చేరేవరకూ రానివ్వమని కూడా టర్కీ ప్రతినిధులు స్పష్టం చేసినారు.

ఈ పరిస్థితులలో, ఇట్టి రాజకీయ వాతావరణంలో, సంప్రతింపులు విఫలం కాకపోవుతే వని ధృవమైంది. ఉభయపక్షములకు చెందిన సైనికవర్గములలో చాలా వరకు ఏకాభిప్రాయం కుదిరినా, రాజకీయవేత్తలు మాత్రం తమ దేశపైపరిని అటూ ఇటూ తేల్చకుండా, వీలైనంత సామగ్రిని సంపాదించడానికి ఆతురపడిరి. అందుచేత టర్కిష్ ప్రతినిధులు మొదట్నుంచీ సమధాన ప్రతిపాదనల నైఖరిని అవలంబించి బ్రిటిష్ ప్రతినిధులు తెల్పిన విషయముల అంగీకరింప నిరాకరించిరి.

ఎన్ని దఫాలు, యెన్ని విషయాలమీద మాట్లాడినా తిరిగి ఒక్క విషయానికే వస్తూ వుండేవారు. అది జర్మనీ వైమానికదాడి ప్రమాద అత్యాశ్చర్యకి.

తామడుగుచున్న ఆయుధములు వైనికసామగ్రి కనీసప్రమాణమే అనీ అంతకు యెంతో తగ్గినా తాము అంగీకరించమని వారు స్పష్టంచేసినారు. వీరు కోరిన వైనికసామగ్రిలో 500 లటాంకులున్నూ వున్నాయి.

సంప్రతింపులు జరుగుతుండగా మార్షల్ చాట్మన్ స్థానంలో అర్చీ వచ్చారు. కాని ఈమార్పువల్ల ప్రయోజనం ఏమీన్నీ కన్పించలేదు. తనపై రాజకీయాధికారుల ఉత్తరవుల ననుసరించి ఈయన ప్రవర్తించుచున్నాడని బ్రిటిషు వైనికరాయబారవర్గం తెలుసుకున్నది. రాయిటర్.

అమెరికను ఇంజనీర్ వ్యాధి

1-వ పేజీ తరువాయి

చేతిపనులు, పనిముట్లు, వ్యవసాయక పనిముట్లు తయారుచేయుట, పెద్దపరిశ్రమలను వృద్ధిచేసి, దేశమునందంతటా ఉత్పత్తిని ఎక్కువచేయుట రాకపోకల సదుపాయములు ఎక్కువచేసి, నాటితేటులను తగ్గించుటకోసం వ్యాపారమునకు ఎక్కువసౌకర్యములను నిర్మించవలెను. దేశంలో రాజకీయ విభేదములను మరచి ఎక్కడైతే అనేకమంది తింటికి లేక వ్యాధిపీడితులై మరణించిరో అక్కడే పుష్కలముగా లక్ష్మి తాండవించేందుకు పట్టుదలతో ప్రయత్నించాలని చెప్పిరి. రాయిటర్

శాంతిభంగపు సంఘటనలు జరిగినచోటనే సభనే నిషేధించుటకు అధికారులు చెమడియరని యిప్పుడు అధికారవర్గములందు విచారింపగ తెలియుచున్నది.

డా॥ రాజేంద్రప్రసాదు

బీహారు ప్రభుత్వ కార్యదర్శి దర్శించుట

పాట్నా, మార్చి 7:—

డా॥ రాజేంద్రప్రసాదు, (కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులు), బాబు మురళీ మనోహరప్రసాదు, (అదివరకు పెన్షెలైటు సంపాదకులు), బాబు మధుర ప్రసాదుగార్లు, మరికొందరిని బీహారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పి. టి. మాన్సింగ్‌గారు, పి. డబ్ల్యు. జాన్సటను గార్లు దర్శించిరి- డిటెన్యూల స్థితిని పరిశీలింప ప్రభుత్వంవారు యిటీవల గావించిన ఆర్డినెన్సు ప్రకారం వీరుభయులు రిలీజను బోర్డుగ నియమింపబడిరి. ఈ వుద్యోగులు వారినడిగిన ప్రశ్నలువారి సమాధానాలు తెలియవు. అ. ప్రె.

భారత జ్ఞానోదయ మార్గం

శొంఠి రామమూర్తిగారి ప్రసంగం

చెన్నపురి, మార్చి 7:—

ఇప్పటి క్లిష్టస్థితిలో మనకు ప్రయోజనకారికాగలదేమైనా వున్నదాఅంటే సంస్కృత గ్రంథాలలో మనకున్న విజ్ఞానం వాటివల్ల మనకుగలిగిన అనుభూతి. గ్రీకు, లాటిన్ సంస్కృతుల మహితత్వాన్ని కనుక్కొన్నమీదటనే ఐరోపాలో విజ్ఞాన వికాసం కలిగింది. ఆధునిక విజ్ఞాన అనుభూతితో సంస్కృత విజ్ఞానాధ్యయనం సాగించినట్లయితే భారతదేశానికి తద్వారా యావత్ ప్రపంచానికి జ్ఞానోదయం కాగలదు'అని మద్రాసు ప్రభుత్వ అడ్వయిజరు శ్రీ ఎస్. వి. రామమూర్తిగారు నిన్నసాయింత్రం మైలాపూరు మద్రాసు సంస్కృతకళాశాల సంస్థాపకుల వార్షిక దినోత్సవంలో మాట్లాడుతూ చెప్పారు. వెంకటరమణ ఆయుర్వేద కళాశాల వైద్యశాలల వార్షికోత్సవంగూడా జరిగింది.

కళాశాల ప్రధానాధ్యాపకులు శ్రీ టి. వి. రామచంద్ర దీక్షితర్ సంస్కృత భాషలో వ్రాయబడిన సన్మానపత్రాన్ని రామమూర్తిగారికి సమర్పించారు.

శ్రీ ఎస్. వి. రామమూర్తిగారు సంస్కృత కళాశాల సంస్థాపకుల ప్రతిభ నుగ్గడిస్తూ ఇంకా ఇల్లాచెప్పారు. ఏ భారతీయుడైనా సరే ప్రతిభావంతుడు గావలన్నా అభ్యుదయార్థికి రావాలన్నా సంస్కృత విజ్ఞానాన్ని తరచిచూడాలి. చెట్టుకు వ్రేళ్

మీ బిడ్డ జబ్బుగానుండి అవస్థపడు చున్నయెడల బి. సి. పి. డబ్లియు.

గ్రైప్ మిక్చర్

దివ్యంగా పనిచేయును.

అజీర్ణము, పిత్తము, బంకవిరేచనములు, పండ్లువచ్చుకాలమున సాధారణముగ కలుగు జబ్బులు పగయిరా లన్నిటిని కుదుర్చును.

BENGAL CHEMICAL.
Calcutta :: Bombay,
ఏజెంట్లు: ఎన్. జేశాయి గౌండర్ & కో, 41, బందరు వీధి, మద్రాసు.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్ల బట్ట, నడుమునొప్పి, ఋతు సంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

విజయ సింధూరము

మంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతిపట్టణములోను యేజంట్లుకావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు, పోస్టేజికి, ప్యాకింగుకు 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. 2 (2-56)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO
P. B 330, LAHORE.

చదివి ఉచితంగా వాడి చూడండి!

ప్రొఫెసర్ జేమ్సు ఎలక్ట్రో-టానిక్ వెరల్సు (రిజిస్టర్డు)

ఉచితంగా వాడి చూడండి.

నరాల బలహీనత, గుండెదడ, తల తిరగుట, గుండెలోపోట్లు, పక్షవాతము, పల్చని రక్తము, నడుమునొప్పి, ఆకలి లేకపోవుట, యిత్యాది సమస్యలేమన్నా మీకు కనిపించిన ప్రొఫెసర్ జేమ్సు ఎలక్ట్రో టానిక్ వెరల్సు (రిజిస్టర్డు) వాడుడు. No. C

ఆంగ్లోఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి 2.



ఐ. సి. యస్. ఉద్యోగి

ఇప్పటికి 37 మంది సాక్షులు విచారణ అయింది

రాజమహేంద్రవరము, మార్చి 4:— శ్రీ టి. యస్. స్వామినాథన్, ఐ. సి. యస్. గారిమీదను, ఇదివరలో రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుకోర్టులో మెజిస్ట్రేటుగా పనిచేసిన శ్రీ కె. అచ్యుత రామయ్యగారిమీదను దేవబడిన కేసులో స్పెషలు మేజస్ట్రేటు రావుబహద్దరు టి. యస్. రాజమయ్యగారు నేడు నల్గురు సాక్షులను విచారించిరి.

ప్రస్తుతము మదరాసు నగరవాసియగు, పెక్ సుటయిలు డిపార్టుమెంటులో సూపరనైజరుగా పనిచేయుచున్నట్టియు, శ్రీ జి. సత్యనారాయణగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 36 వ సాక్షిగా పరీక్షచేసిరి. వెనుక తమ్ము స్విజ్జరులందు ఉత్తరము వ్రాసినందులకు ఇండియా రక్షణ రూల్సు క్రింద ప్రాసిక్యూషన్ చేసిరనియు, మండపేట షాకోములో జాయింటు మేజస్ట్రేటు శ్రీ స్వామినాథన్ గారు 60 రూపాయలు జరిమానా విధించిరనియు, జరిమానా విధించిన 10-15 నిముషములలో వక మిత్రునివద్ద ఇరువది రూపాయలు బదులు తీసికొని జరిమానాను శ్రీ స్వామినాథన్ గారి కిచ్చితిమనియు, జాయింటు మేజస్ట్రేటుగారు తమకు రసీదు యివ్వనేదనియు, కోర్టులో అప్పీలు చేయుటకు రసీదు యిమ్మని మేజస్ట్రేటుగారిని కోరితిమనియు, అమ్చురసీదు పుస్తకము తీసికొనిరాలేదనియు, మరునాడు రాజమహేంద్రవరములోనున్న సబుకలక్టరు ఆఫీసుకు వచ్చినచో రసీదు యిచ్చెదమని జాయింటు మేజస్ట్రేటుగారు చెప్పిరనియు సాక్షి చెప్పెను. తాము జరిమానా చెల్లించినప్పుడు శ్రీనుమస్తా అచ్యుతరామయ్యగారు అక్కడలేరనియు కలెక్టరుగారి సూచన ప్రకారము తరువాతనాడు తాము రాజమండ్రిలోనున్న సబు కలక్టరుగారి ఆఫీసుకు వెళ్లితిమనియు, కలక్టరుగారు క్యాంపునుండి రాలేదనియు, జరిమానా విషయమై ఏమీ నియమపడ నక్కర లేదని సూపస్తా అచ్యుతరామయ్యగారు చెప్పిరనియు, మరునాడే కాక తరువాత రోజునకూడ సబు కలక్టరు ఆఫీసుకు వెళ్లితిమనియు, తిరిగి పై విధముగానే శ్రీ అచ్యుత రామయ్యగారు జవాబు చెప్పిరనియు సాక్షి చెప్పెను. ఈ కేసు సమయములో అప్పీలు చేయవలసినదిగా తన స్నేహితులగారికి చెప్పి తరువాత మదరాసు వెళ్లితిమని చెప్పిరి.

కోర్టువారి సెలవుతో శ్రీ స్వామినాథన్ గారు యీ కేసుకు సంబంధించిన రికార్డును ఒకగంట సమయము చూచిరి. ఘనస్వరిష్టమును చూచుటకుకోర్టువారి అనుమతిని కోరిరి. ఇన్ జస్టిగేటింగు పర్కిలు ఇన్ స్పెక్టరగారు జరిమానాలరిష్టరు కనిపించుటలేదని చెప్పిరని పబ్లిక్కు ప్రాసిక్యూటరుగారు తెల్పిరి.

శ్రీ స్వామినాథన్ గారి స్నేహితులలో నొకరగు శ్రీ సోమిన కామేశ్వరరావుగారు తరువాత సాక్షిని క్రాసుపరీక్ష చేసిరి. తాము జరిమానాను చెల్లించినచో అక్కౌంటు బుక్కులో ఆ అయిటమును దాపగలరనుని అడగ తమకు అక్కౌంటు బుక్కులు లేవని సాక్షిచెప్పెను. తమదగ్గరవున్న 40 రూపాయలను చెల్లించెదమనియు, తక్కిన 20 రూపాయలకు కాలావ్యవధిని జాయింటు మేజస్ట్రేటుగారిని కోరినట్లు మెమో ఏమైన వ్రాశలుచేసిలిరా యని యడుగ లేదని సాక్షి చెప్పెను. ఇంకను క్రాసుపరీక్ష చేయగా జరిమానా సొమ్మును భద్రపరచుటకు మండపేట వాస్తవ్యులను శ్రీ కనకయ్యగారివద్ద యిరువది రూపాయలను బదులు తీసికొంటిమనియు, శ్రీ కనకయ్యగారు బదులు యిచ్చినట్లు కనకయ్యగారి పుస్తకములలో వ్రాయలేదని తమకు జ్ఞాపకమనియు, పుస్తకాలు తరువాత సొమ్మును తిరిగి కనకయ్యగారికి యిచ్చివేసితిమనియు, శ్రీ కనకయ్యగారికి సొమ్ము తిరిగి యిచ్చివేసినట్లు చూపుటకు వ్రాతపూర్వకమగు ఆధారమేమియు లేదనియు సాక్షి చెప్పెను.

వ్రాతరసీదునైనను ఏ స్వామినాథన్ గారిని కోరలేదు అని అడుగగా గవర్నమెంటు ఆఫీసులు అప్పుడసీదు యిచ్చుట కూడా లేనియు, అందుచేత వ్రాతరసీదు అడుగలేదనియు సాక్షి చెప్పెను. శ్రీ స్వామినాథన్ గారు పెద్దకేకలు వేయుచుండినియు, అందుచేత వ్రాతరసీదువారిని కోరలేదనియు సాక్షి చెప్పెను. శ్రీ స్వామినాథన్ గారి అదృష్టపు చర్యలుగురించి జిల్లా మేజస్ట్రేటుగారికి రిపోర్టు చేసితిరాయని యడుగగా స్వంత గొడవలలో మునిగిపోయి కున్నందువల్లను నన్ను, మదరాసు జడుసుగా వెళ్లుటకు ఏర్పాట్లు చేసికొనవున్నందువల్లను నన్ను, జిల్లా మేజస్ట్రేటుగారికి రిపోర్టు పంపలేదనిరి. ఇంకను క్రాసుపరీక్ష చేయగా జిల్లాకోర్టులో తామ కాపులుచేసిన అప్పీలును కొట్టివేసిరనియు. అప్పీలులో జరిమానా చెల్లించినట్లు వ్రాయలేదనియు సాక్షి చెప్పెను. అప్పీలు చేయుటకు హామీకానివలన రసీదు విషయమై తిరిగి తాత ప్రయత్నములు సాక్షి ఏమియూ తీసికొనలేదని ఇన్ జస్టిగేటింగు పోలీసు ఇన్స్పెక్టరు దగ్గర చెప్పితిరా యని యడుగ జాయింటు మేజస్ట్రేటుగారు తీర్పుచెప్పిన 6 వారముల వరకు అప్పీలును దాఖలుచేయలేదనియు, అందుచేత అట్లు చెప్పితి మనియు చెప్పెను. జరిమానాను తిరిగి తమవద్దనుండి వసూలు చేయలేదని సాక్షి చెప్పెను.

ఇంకను క్రాసుపరీక్షచేయగా తమతండ్రి పంచనుకనిస్టేబులనియు, శ్రీ దేవదాస పెంకటస్వామిగారు తమకు చదువు చెప్పించలేదనియు, జాయింటు కంపెనీ అక్కౌంటు బుక్కులను తీసికొనిపోతి మని తమపై దేవదాస వెంకటస్వామిగారు క్రిమినలు కేసును తీసికొనివచ్చిరనియు, ఆకేసును కొట్టివేసినదనియు, అందుపై దేవదాస వెంకటస్వామిగారు తమపై సివిలుదావాను వేసినదనియు, సివిలు దావాలో 1600 రూపాయలను తమకు యిచ్చుకొనమనిరనియు, శ్రీ స్వామినాథన్ గారికేసులో దొరతనమువారిపక్షమున పనిచేయుచున్న శ్రీ పి. వి. జి. భాస్కరమూర్తిగారు తమ ప్లీడరుగా రనియు సాక్షి చెప్పెను. ఇంకను క్రాసుపరీక్ష చేయగా తమమీదను, దేవదాస వెంకటస్వామిగారి సహరుడు మీదను శ్రీ కంసర్ల రామమూర్తిగారు అద్దెనిమిత్తము దావాచేసి రనియు, తమ యిద్దరిపైనను డిక్రీ యిచ్చిరనియు చెప్పెను. దేవదాస వెంకటస్వామిగారు కోర్టు ఫీజు చెల్లించనందున 1600 రూపాయలు డిక్రీ అమలు జరుగలేదని చెప్పిరి.

రెండవ ముద్దాయి క్రాసుపరీక్షచేయగా తమకు కోర్టువారు లేచువరకు శిక్షను, 60 రూపాయలు జరిమానాను, జరిమానా ఇవ్వనిచో కొంత శిక్షను విధించిరని సాక్షి చెప్పెను. రసీదునిమిత్తము సాక్షి సబు కలక్టరుగారి ఆఫీసుకు వచ్చిన రోజులలో తాము-రెండవముద్దాయి— శేలవుమీద నుంటిమేమో తెలుసునా యని యడుగ మండపేటలో జరిమానా చెల్లించిన మరునాడు సబుకలక్టరుగారి ఆఫీసులో రెండవ ముద్దాయిని చూచినట్లు సాక్షి చెప్పెను. శ్రీ దేవదాస వెంకటస్వామిగారు సాక్షిపై తెచ్చిన దావాలలో శ్రీ పత్రి హనుమంతరావుగారు వెంకటస్వామిగారికి ప్లీడరుగా రనియు, శ్రీ హనుమంతరావుగారి రిప్పుడు స్వామినాథన్ గారి పక్షమున పనిచేయుచున్నారనియు సాక్షి చెప్పెను.

పోలీసు కనిస్టేబులు శ్రీ శ్రీరాములగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 37 వ సాక్షిగా పరీక్షచేసిరి. 1941 జూన్ 7 వ తేదీని జాయింటు మేజస్ట్రేటు స్వామినాథన్ గారు బ్రోతల్ ఆక్టుక్రింద విధించినజరిమానా 25 రూపాయలకు గెద్దాడ మంగమ్మ వద్ద వసూలుచేసి స్టేషనురైటరుగారికి కప్పగించితిమని సాక్షి చెప్పెను.

ప్రాసిక్యూషన్ పక్షమున 38 వ సాక్షిగా పోలీసు కనిస్టేబులు శ్రీ జి. అప్పలస్వామిగారిని పరీక్షచేసిరి.

రాయగడమంచి రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుగారి కోర్టుద్వారా వచ్చిన వారంటు బాపతు సొమ్ము రు 3-10-0 నుంచి బ్రాహ్మణ గురుమూర్తిగారి వద్దనుండి వసూలు చేసితిమనియు, ఆ సొమ్మును స్టేషను రైటరుకు యిచ్చితిమనియు సాక్షి చెప్పెను.

ప్రాసిక్యూషను పక్షమున 39 వ సాక్షిగా పోలీసు కనిస్టేబులు శ్రీ యల్. జేమ్సుగారిని పరీక్షచేసిరి. 1941 జూను 9 వ తేదీని రు 28-100 లును రాజమండ్రి నెం 1 పోలీసు స్టేషను నుండి రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుగారి కోర్టుకు తీసికొని వెళ్లితిమనియు, తబ్బుసు, మెమోను, వారంటును స్వామినాథన్ గారి బల్లమీద పెట్టితిమనియు, జాయింటు మేజస్ట్రేటుగారు సొమ్ము నలెక్కపెట్టిరనియు, మెమోను, వారంటును సమస్తా అచ్యుతరామయ్యగారికి యివ్వగా వుట్టినట్లు అచ్యుతరామయ్యగారు వ్రాసియిచ్చిరనియు, కాపీ రసీదును తరువాత తిన్నగా స్టేషనుకు పంపెదనని అచ్యుతరామయ్యగారు (రెండవముద్దాయి) చెప్పెనని సాక్షి చెప్పెను.

శ్రీ స్వామినాథన్ గారి న్యాయవాదులలో నొకరగు శ్రీ సోమిన కామేశ్వరరావుగారు అంతట సాక్షిని క్రాసుపరీక్షచేసిరి. పోలీసు జనరలు దయిరేలో శ్రీ స్వామినాథన్ గారికి సొమ్ముయిచ్చినట్లు వ్రాయబడున్నదా యని అడుగ జాయింటు మేజస్ట్రేటుకోర్టులో దాఖలుచేయబడినదని సాక్షి చెప్పెను. ఈ ప్రశ్నే శ్రీ కామేశ్వరరావుగారు సాక్షిని పలుమార్లు అడిగిరి. తమకు కాదు అని జవాబుచెప్పమనిరి. జాయింటు మేజస్ట్రేటుగారి కోర్టులో దాఖలుచేసితిమని సాక్షి పలుమార్లు చెప్పెను. అంతట కోర్టువారు సాక్షిని ప్రశ్నలు వేసిరి. జనరలు దయిరేలో ఏమి వ్రాసియున్నదో తమకు జ్ఞాపకము లేదని సాక్షి చెప్పెను.

తరువాత రెండవముద్దాయి అచ్యుతరామయ్యగారు సాక్షిని క్రాసుపరీక్ష చేసిరి. తమకు (రెండవముద్దాయి) కాగితములను యిచ్చిన తరువాత స్వామినాథన్ గారు డబ్బును ఏమిచేసితిరని అడుగ సాక్షి తొంగరపడి ఏరోజనబుచెప్పెను. అంతట స్పెషల్ మేజస్ట్రేటుగారు జాగ్రత్తగా ప్రశ్నించమనియు, లేనిచో కోర్టును ధిక్కరించినందులకు చర్యతీసికొనబడునని యు సాక్షిని హెచ్చరించెను.

రెండవముద్దాయి క్రాసుపరీక్షచేయనుండగా స్పెషల్ మేజస్ట్రేటుగారు యింకొక పర్యాయము సాక్షిని హెచ్చరింపవలసివచ్చ

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు1/12/- సంll॥ర ఫలితం నెలలవారీ రు 2.
పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడ.

నవయౌవనము

ధాతుపుష్టికి, జ్ఞానశక్తికి రమణనడిలాసిని యుక్తమైనదియందు వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవితానందం కల్గించును డిబ్బా రు 1.
మదనమంజరీఫార్మసీ, 184, సైదాపేటారు, మద్రాసు.
ఏలూరు:—రాజా స్టోర్సు మెడికల్ స్టోర్సు.
రాజమండ్రి: ఉద్యోగదాసు అండ్ కో., మెయిన్‌రోడ్డు.
పాలకొల్లు:—రాంజీ, సీడింగు కంపెనీ.
భీమవరము:—మాసెట్టి వాసిశ్వరరావు అండ్ కో.
లక్కిరి:—ఇ. యస్. కృష్ణస్వామి, కంట్లిలవారు.
తెరువరి:—గ్రేలింగ్ మెడికల్ స్టోర్సు, గాంధీరోడ్
ఊరగాంతం:—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.

ఇండియన్ బ్యాంక్,
లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన ముత్తములు యిప్పుడు దిగువ తెలిపిన వడ్డీరేటుకు తీసికొనబడును.

3	నెలలకు సంll॥కు	2%
4	,, ,,	2¼%
5 & 6	,, ,,	2½%

అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 15-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

స్వస్తిక్ ఆయిల్ మిల్సు, లిమి (Reduced) వాడాల, బొంబాయి 15. సేల్సుడిపో: 21 బేరక్‌స్ట్రీట్, ఎ. టి. మద్రాసు

తే — యా — కు — క — థ — 4.



తేయాకును చుట్టు యంత్రము లోనికి పంపు.

తోటలనుంచి వీడ్కోలు

క్రొత్తగా కోసిన ఆకులు తోటలను వదిలిన పిమ్మట ఎస్టేటు ఫ్యాక్టరీలో అనేక మార్పులకు లోనగును.

వీనిలో మొదటిది తడియార్చి వాడ్పుట; ఇందుకొఱకు ఆకులను, తడి ఏ మాత్రము లేని వాతావరణము గల విచ్చని అరలలో సమముగా పరచెదరు.

పచ్చి ఆకులు తగు మాత్రము వాడిన పిమ్మట, వానిని చుట్టు యంత్రములలో పెట్టుటవలన నవి చుట్టుకొని వాని లోని రస కణములు విడ్చుకొనును.

అటు పిమ్మట పులియుట జరుగును.

త్వరలోనే ఈ యాకులు, మీరు తఱచు లేనీరు చేయుటకు వాడు బిరుసైన, సువాసనగల, నల్లని తేయాకుగా మార్పబడును.

బ్రూక్ బాండ్

ఆంధ్రోత్సవములు

ఒంగోలు, మార్చి 4:—

బందరుపట్టణ ఆంధ్రసభ ఆధ్వర్యమున ఆంధ్రోత్సవములు నిన్న సాయంకాలము నుండి బందరు పురమందిరమున జరుగుచున్నవి. ఆంధ్రమహాసభ కార్యదర్శి శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమ రావుగారు పతాకోత్సవము జరిపిరి.

రాష్ట్రోత్సవము

ఉత్సవ ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ ఉదయగిరి గోపాల కృష్ణయ్యగారు సభికులకు, పుత్సవములలో వాల్గొన విచ్చేసిన నాయకులకు హృదయపూర్వక స్వాగతమిచ్చిరి. తర్వాత శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమ రావుగారు అధ్యక్షత వహించిరి. సభా ప్రారంభమును శ్రీ చావలి నాగేశ్వరరావుగారు జరిపిరి.

అధ్యక్షోపన్యాసము

అధ్యక్షులు ఉపన్యసించుచూ కురుక్షేత్రములో కృష్ణుడు అర్జునునకు విశ్వరూపము చూపితే అర్జునుడే సహించలేక పోయినాడని చెప్పిరి. మన దేశపు చరిత్రలో ఆ విధమైన విశ్వరూప దర్శనం కనుపడుతున్నది ఈ దృశ్యాలు అనేకము చూస్తున్నాము. మన కర్తవ్యమేమి? నిష్కామకర్మ కావాలి. మనము కర్తలము మనము చేయాలి. ఆంధ్ర మహాసభ నాటికి, నేటికి రాజకీయవిషయాలకు పునాదివేసి శిక్షణయిచ్చింది. అక్షరజ్ఞానం కలవారినందరిని ఓటర్లుగా చేసింది. ఒకనికే ఓటు యివ్వాలని ఓటర్లకు బోధించే సంస్థగాదు ఆంధ్ర మహాసభ. స్వార్థపరులు తమ స్వార్థము కొరకు పలుకుబడిని వినియోగించు కోటానికి చేసేవారున్నారు. గాని ఆంధ్రులలో అట్టివారులేరు. శ్రీ చావలి నాగేశ్వరరావుగారు సర్ విజయాగారిపై విసరిన విషయాలకు విజయాగారే సమాధానం చెప్పాలి. కాని అట్లాంటి ఆటలు ఆంధ్రదేశములో జరుగుటకు వీలులేదు.

తమిళులు తమకు ప్రత్యేకరాష్ట్రము కావాలంటున్నారు: అన్నామలై విశ్వవిద్యాలయములో ప్రతిసజ్జస్తను తమిళములోనే నేర్పాలంటున్నారు. జయరుగారు రష్యాలో ప్రజాసత్తకాలున్నాయని, ప్రతివిషయములోనూ దేశభాషకు ప్రాముఖ్యతనిచ్చారు. యీ చిన్నరాష్ట్రాలు జర్మనీచే దోపిడిచేయబడ్డాయి. అయినప్పటికి వారి జాతీయ, జాతీయభాషలనూ కట్టుబెట్టారు మనరాష్ట్రంలో 1905 లోని జాతీయ విద్యను అమలులో పెట్టాలని తీర్మానాలు చేశారు. 1913 గ్రంథాలయాలు విరివిగా గ్రామములలో తెరువబడినవి. 1905 లో ఆంధ్రోద్యమము ప్రారంభమైనది. అప్పటినుండి ఉద్యమము ప్రజ్వరిల్లుతూనే యున్నది. కాసుపట్టుదల కావాలి. రాష్ట్రములోని అన్ని పక్షాల నాయకులు ఏకముకావాలి. అన్యదేశ రాష్ట్రనిర్మాణము కాగలదు. ఆంధ్రరాష్ట్రములో జస్టిసువారికి మిగతపార్టీవారికి ఆంధ్రరాష్ట్రసమస్యపై విభేదాలులేవు. ఆంధ్ర మహాసభ పట్టుదలగా పనిచేయక పోవడము వల్లనే ఆంధ్రభాషకు ప్రాముఖ్యత నివ్వలేకపోయినాము. ఆంధ్రమహాసభవారి నిర్మాణ కార్యక్రమము ఆచరణలో పెట్టాలి. స్వాతంత్ర్యరాష్ట్రము వచ్చేదాక వేచియుండాలని తలచక రాష్ట్రము వచ్చేవాటికి మనము మహాసభ నిర్మాణకార్యక్రమాన్ని ఆచరణలో పెట్టాలి. దేశభాషలో వ్యవహారములన్ని జరపాలి. ప్రజాప్రభుత్వము రావాలంటే సర్వత్ర భాషాభిమానము కావాలి. ఆంధ్రమహాసభ ప్రతి కార్యాన్ని నిర్వహించాలంటే, రాష్ట్రములోని మునిసిపాలిటీ, లోకల్ బోర్డులు, పంచాయతీలను వశపర్చుకోవాలి. అట్టిసంఘం వారందరు మహాసభ మెంబర్లు కావాలి కావున రాష్ట్రములోని ప్రతి సంస్థ ఆంధ్ర మహాసభకు దోహద మివ్వకపోతే మహాసభ జయపంతము కాసేరదు. యువకుల రక్తము వేడిది. చిరకాలము నిల్వదు. అట్లా నిల్వాలంటే పనిచేయడం నేర్చుకోవాలి. కర్మదీక్షతో మహాసభ నిర్మాణ కార్యక్రమాన్ని ఆచరించాలి. యువకులు ముఖ్యముగా చదువను, వ్రాయను నేర్వాలి. వీరు విజ్ఞానాభివృద్ధికి ఒకగంట అయినను వినియోగించాలని యువకులను హెచ్చరించిరి.

తర్వాత పట్టణ ఆంధ్రమహాసభవారి తరపున శ్రీ కిలారి సూర్యప్రకాశరావుగారు శ్రీ చావలి నాగేశ్వరరావుగారికి సన్మానపత్రము సమర్పించిరి. సన్మానమునకు సమాధాన మిచ్చుచూ శ్రీ నాగేశ్వరరావుగారు ఆంధ్రులు, ఆంధ్రులనే ప్రోత్సహించాలని, దేశసేవ చేయాలని హెచ్చరించి, తాము దేశనాయకుల ఛాయాపటముల తయారుచేసినది దేశసేవచేయుటకే యని నుడివిరి. ఆంధ్రులలో నీతి, దక్షత యుండాలని చెప్పిరి.

తర్వాత శ్రీ యస్. టి. రంగాచార్యులుగారు మాట్లాడుచూ, పట్టణములో నున్న ఆంధ్రమహాసభ స్థాయిసంఘము ఎటుల నామమాత్రముగా యున్నది చెప్పి, యువకులు ముందంజ వేసి దీక్షతో మహాసభా కార్యక్రమాన్ని నడుపుటకు సంసిద్ధులుగా యున్నారు గాన, పెద్దలు యువకులు ప్రోత్సహించి మహాసభ కార్యక్రమమును నిర్విఘ్నముగా సాగించుటకు సహాయపడాలని చెప్పి, ప్రతివారును లక్షలకొలది ఆంధ్ర మహాసభకు ప్రతినిధులు కావాలని హెచ్చరించిరి. ప్రతినిధుల చేర్పించుటకు ఫారములను అధ్యక్షులు వెంటనే సప్లయి చేయించుదుమని చెప్పిరి.

ఇతిహాసోత్సవములు

ఈ సభ శ్రీ భావరాజు వెంకటకృష్ణారావుగారి అధ్యక్షతక్రింద జరిగెను. శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రిగారు సభను ప్రారంభించిరి. శ్రీ శాస్త్రిగారు ఆంధ్రుల పూర్వ ఔన్నత్యము గురించి కొన్ని విషయములను చెప్పి ఆంధ్రుల చరిత్ర వ్రాయాలని హెచ్చరించిరి. నాల్గువేల పేజీల గ్రంథం అగుతుంది. దానినిఆంధ్రవిశ్వ విద్యాలయమువారే తయారు చేయించవలెనిరి. కాని అది జరుగలేదని చెప్పిరి. శ్రీ హరిసర్వోత్తమ రావుగారు ఆంధ్రమహాసభవారు ఈ విషయమై ఆంధ్ర విశ్వ విద్యాలయానికి తెలియజేయుగా నెయ్యి రూపాయలను ఈ సంll॥ము బడ్జటులో విశ్వ విద్యాలయము ఏర్పాటు చేసినదని యు చెప్పిరి. శ్రీ డబ్లియు. జి. గోఘేగారు యితర రాష్ట్రములలోని ఆంధ్రుల దుస్థితి గురించి ఉపన్యసించిరి. అధ్యక్షులు ఉపన్యసించుచూ ఇతిహాసాలను పోషించాలనియు, పూర్వపు మాన్యమెంట్లను ప్రోగుచేసి ప్రతి పట్టణములోను మ్యూజియములను నెలకొల్పాలనిరి.

గ్రంథాలయోత్సవము

శ్రీ యస్. టి. జి. వరదాచార్యులుగారు గ్రంథాలయోత్సవమునకు అధ్యక్షతవహించిరి. శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు సభను ప్రారంభించిరి.

సంగీతోత్సవము

వాగ్గేయకారరత్న శ్రీహరి నాగభూషణంగారి అధ్యక్షతను శ్రీ పర్వతసేని వీరయ్య చౌదరిగారు సంగీతసాహిత్యములపై ఉపన్యసించిరి.

రాజమహేంద్రవరము

జూపూడి శేషగిరిరావుగారు పరమపదించిన సందర్భమున వారి కుమారులు వెంకటేశ్వరరావుగారు తమ తండ్రిగారి స్మారకార్థం 800 మంది బీదలకు అన్నదానం చేసిరి.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 7:—

నేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రాత్తరకం మెషినోపప్పు డిటో మదరాసుసెల రు. 75-0-0; అఫీసుసెల 76-0-0 టు వేరుసెనగ కూన(ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది)1 కి చెక్కు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతో సహా 178-8 0 పెంకాయనూనె 38 పౌనుగండబ్బా 1 కి 19-10-9; కొబ్బరికాయలు(ఏలోను రకం)1100 కి 130-0-0. 150-0-0; తెండ్రకం కొరదాచేరి 95-0-0. 105-0-0; ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 1 వ రకం స్టాకులేదు.

పత్తికాయ: కాన్పూరు 48-3-3. 49-8-3.

బంగారు, వెండి: పవరను 1-కి (దోకు దర) రు.49-2-0; పవరను 1కి (చిల్లరధర) 49-2-0; పెట్లా బంగారు తులం 71-5-0; గోల్డు మూసా॥ 1 కి 70-14-0; సీసమువెండి తులము 100 కి (రెడి) 125-6-0; తులంవెండి 1 కి 1-4-0.

లోహపు మార్కెటు: ఇనుడు కమ్మిచీలలు 1" రు. 1-4-0; 2" నుండి 3" పౌను 1 కి 1-0-0; 3" నుండి 6" పౌను 1-0-0; ఇనుడు కొయ్య మరచీలలు షిలింగు 1 కి 2-12-0; 4-8-0 చేతిపంపులు నెం.2 36-0-0 ఇంగ్లీషు, చేతిపంపులు ఇండియను రకము 28-0-0; గొట్టపూరుల పంపులు 1¼" 1½" 12-0-0. పురాయిల ఇత్తడిమూతలు ½" 2-0-0. పురాయిల ఇత్తడిమూతలు ¾" 2-12-0 యం.యస్. ఉక్కు పదరపు పట్టెలు (హంగ్రెడ్ వెయిటు) 25-0-0. 48-0-0; ఉక్కు యిరుసు కట్టీలు 60-0-0. ఎం. ఎస్. రౌండు రేసులు ¾" 25-0-0. ¾" 20 నుండి 25 ½" 20నుండి25; ఉక్కురేసులు 4"×2"×2" 13 రేసులకట్ట 50-0-0; పులాము రేకు 26 బి.డబ్ల్యు.జి. 60-0-0. 24 బి.డబ్ల్యు.జి 45-0-0. 22 బి.డబ్ల్యు.జి. 55-0-0; పులాము తీగెలు 16 నుండి 18 వరకు 200-0-0. పులాము తీగెలు 20 నుండి 22 వరకు 300-0-0. 350-0-0; యం. యస్. అష్టగదియములు పురలు 1 కి ¾" 1-4-0. ½" పైగ 1-0-0; ఇత్తడి గుండ్రని కడ్డీలు ¼" నుండి ¾" 2-13-0 యస్.బి ¼" పైగా 2-14-0.

బొంబయి ధరలు

బొంబయి, మార్చి 7:—

జరిలా ప్రత్తి	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
మార్చివాయిదా	441-0	444-8
మే	442-8	444-8
జూలై	446-8	448-8
పిండి హాజరు	123-12	125-2
,,నెటిల్మెంటుబటువాడా	121-12	122-10
బంగారు హాజరు	70-12	71-0-0
,,నెటిల్మెంటుబటువాడా	70-10	70-14 0
పవరను	48-13	49-0

న్యూయార్కు ప్రత్తి మార్కెటు

న్యూయార్కు, మార్చి 6:—

న్యూయార్కు ప్రత్తి: మార్చి 20-82/20-82; మే 20.36/20.37; జూలై 19-76/19-76; అక్టోబరు 19-24/19-24; డిసెంబరు 19-04 19.04; జనవరి 18-97/18-97 మిడ్లింగ్‌హాజరు 21.33 మనెల (గరిష్టధర) 20-40 (కనిష్టధర) 20-29

మేనెల వాయిదా ధరలు

నేటి ప్రారంభం పెం	20.33
నేటి ముగింపు పెం	20.36

దుష్టచతుష్టయ సంహార విజయము

సర్ విజియా (విజయనగరం)గారి మేటి పులివేట

సర్ విజయాగారు, సంయుక్తపరగణాలయందు మీర్జాపూరుజిల్లాలోని సింగ్రౌలీ అడవులందు 4 పులులను ఒక్కవేటలో చంపిరి. వీనిలో 2 మగ పులులు, 2 ఆడ పులులు. ఈ నాలుగు ఒకేకుటుంబమునకు చెందినవి. ఒక్కమాటునుండియే 20 నిమిషములలో యీశార్దూల దుష్టచతుష్టయమును సంహరించిరి. ఒక వ్యాఘ్రం బీటునుంచి తప్పించుకొనిపోవుచుండిన సమయంలో చంపబడెను. రెండు పులులు మీదికి దుమికుటకై వచ్చుచుండగా చంపబడెను. నాల్గవపులి మాటులోనికివచ్చుటకు సంకోచిస్తుండగా చంపబడెను.

లక్షలకొలదిజనులకు ఉపయోగపడుతుంది

ప్రశంసాలేఖ

1. డా॥ క్సేవియర్ కురుపూరి కెంథలంగి:—
"ఈమందు నా రోగులకు బాగాపనిచేసింది. పుంస్త్వహీనతకు, అకాల వృద్ధాప్యానికి, బలహీనతకు ఎంత వయస్సుగలవారికి గూడ తప్పక గుణమిస్తుంది."
10-8-43.

2. డా॥బి. సాంబమూర్తి, ఎల్. ఎం. పి. (రిజిస్టర్డు) బెజవాడ 14-5-43:—
"ఇంద్రియస్థలనం మొదలైన వ్యాధులు గలవారికి యీ మందు వాడాను. దివ్యంగా గుణంయిచ్చింది."

గ్యారంటీ:
ఈ మందు పనిచేయకపోతే, ఆవిధంగా ప్రమాణం మీద తెలిపినవారికి పూర్తిగా డబ్బువాపసు చేస్తాం. అనేకవేలమంది దాక్టర్లచే యిది సిఫారసు చేయబడింది.

నేను నేటివ్ డాక్టరునగాన, ఆంగ్లేయవైద్యునగాను, చెడునడతలచే రాత్రులయందు యింద్రియస్కలనమై తుదకు పుంస్త్వముకూడ పోగొట్టుకొనస్థితికి వచ్చితిని. రహస్యముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియు గుణములేకపోయెను. అదృష్టవశాత్తుగ పెద్దవారలలో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది. నేను ఆతనికి నా దౌర్బల్యతి పూర్తిగా, విపరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, **సేవించుటకు ఒక మందును, పైపూతకు ఒక మందును** తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను అట్లేచేసి ఉపయోగించుటకు మొదలుపెట్టితిని.

7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొన శక్తి కలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలు కొరకు నే నీప్రకటనచేస్తాను. పుంస్త్వమును గోలుపోయి, వేలకొలది రూపాయలు ఖర్చుచేసి, గుణము పొందనివారికి ఔషధమును సేవించిన తప్పక గుణము గలుగును. దీనిధర చాల తక్కువ. విదేశీయ అర్థరులకు అడ్వాన్సు పంపవలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.

ప్రశంసాలేఖ

3. డా॥ ఎ. వణ్ముగం పిళ్లై నజరెత్ 4-7-43:—
"ఈమందులు అమోఘంగా పనిచేసినవి."

4. హకీం, వైద్య, పండిట్ ఏ.డి.శర్మ, బిలాట్ పరీక్ష:
"యౌవనోద్రేకంవల్ల ఆరోగ్యం చెడగొట్టుకొన్నవారికిది వరప్రసాదం. దీనితో సమానమైనది ప్రపంచంలో లేదు. దాన్ని యేబుద్ధువులోనైనా వాడవచ్చును."

నోటీసు:
నరాల బలహీనత గలవారికి మాత్రమే ఈ మందు పనిచేస్తుంది. గనేరియా మొదలైన సుఖసంబంధ వ్యాధులకు మంచి గుణమిస్తుంది.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 4/- పైపూతకు ఉపయోగించు హైలము రు. 4/8/-
వివరములకు, Manager
DAR - UL - SHAFA - GOLIAN (REGD.) **A. P. M. BATALA,**
Dist. GURDASPUR, **PUNJAB.**

బర్లినుపై పగటిదాడి

400 టన్నుల బాంబులు వేయబడెను

లండను, మార్చి 6:—

అమెరికను పెద్దరకం విమానాలు అనేక ఫైటరు విమానాలు జెంబడిరాగా పట్టపగలు బర్లిన్‌పై ఉగ్రమగుదాడి జరిపెనని అధికార ప్రకటన తెలియజేయుచున్నది. గడచిన రాత్రికూడా పశ్చిమ జర్మనీ స్థావరాలపైన బాంబులు వేయబడెనని విమాన మంత్రివర్గ ప్రకటన తెలియజేయుచున్నది.

విమానధ్వంసం

బర్లిన్‌పై జరిగిన దాడిలో 83 జర్మన్ ఫైటర్లు నాశనం చేయబడినవి. అమెరికను లవి 68 బాంబర్లు తిరిగిరాలేదు. 11 ఫైటర్లు నష్టమైనవి.

బర్లిన్ ప్రాంతములోని విమానస్థావరములు మిలిటరీస్థానములకు విశేషనష్టము కలిగెను. దాదాపు గురిసూచి వేసిన లక్ష్యములన్నిటి మీద బాంబులు పడినవి. ఈ దాడిలో అమెరికను విమాన దళమునకు ఆర్. ఎ. యఫ్. విమానములు, డోమినియను ఫైటర్లు బలము నొసగినవి. అమెరికను 9 వ విమానదళము బెల్జియం సరిహద్దులో నైర్వేఆవరణలందు 400 టన్నుల బాంబులు వేసినవి. అంతే కాక, పారిసు సమీపములో విమానస్థావరముల మీద, నైర్మిస్థావరముల మీద, మిలిటరీస్థావరములమీద బాంబులు వేసి పిండిచేసెను. రాయిటర్

సరాజ్జమల్స్
వజ్రములు
నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్‌ప్లనేడ్, - - మద్రాసు.

బ్రిటను-చైనా సన్నిహితత్వం

వెలింగ్టన్‌కూ అభిలాష

లండను, మార్చి 6:

మోటారు నిర్మాతలు వ్యాపారులు యేర్పాటుచేసిన ఒక విందులో బ్రిటన్‌లోని చైనా రాయబారి ఐన డాక్టర్ వెల్లింగ్టన్ కూగారు మాట్లాడుచూ చైనా తన దేశములో జరుపవలసిన బ్రహ్మాండమైన ఆర్థిక అభివృద్ధికి పునర్నిర్మాణమునకు బ్రిటనుయొక్క సహకారమును ఆశించినట్టుగా మనవ్యక్తిది ఆశించడం లేదనిరి సర్ వాల్టర్ క్రిప్స్ గారు మాట్లాడుచు, చైనా తనస్వవిమర్శనుపై తానే అధికారము వహింప నిశ్చయించుకొన్నదనియు ఆదేశము ప్రజాప్రభుత్వ రాజ్యములలో గొప్పది కావలసుట ప్రపంచమున విశేషమనియు ముందుముందు ప్రాచ్య ప్రాంతంలో బ్రిటిష్ భద్రతకూడా ఈ రెండు దేశముల మధ్య ఏర్పడే సన్నిహిత సంబంధము మీద ఆధారపడి వుంటుందని తెలిపిరి. మోటారు సర్వీసుకన్న ఏ పరిశ్రమ కూడా దేశాభివృద్ధికి సహాయకారి కాలేదని యుద్ధం కొనసాగుతూనే రాకపోకల సరుపాయములు ఎక్కువ ప్రాధాన్యము వహించుననియు, ఈ విషయంలో చైనాకు ఎక్కువ సహాయము చేయవచ్చుననియు చెప్పారు. యుద్ధానంతరం చైనా ఆర్థికవిధానము అంతర్జాతీయ సహకారసూత్రమునుసరించి ఉండునని, చైనా బాహ్యప్రపంచముతో వ్యాపారం అభివృద్ధి చేయడంకుటచేత ఆ విదేశవ్యాపారమును అభివృద్ధి చేసుకొనుటకు ప్రయత్నించుననియు తెలిపిరి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T. Madras.